
# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 11, మే 2025 16 పేజీలు




## పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి

పంచాయితీ, గ్రామీణాభివృద్ధి మంత్రి సీతక్క

14లో..



# అధికారి.. చేతివాటం

## సమానమైన పనికి అసమానమైన వేతనం

## సమస్యల వలయంలో హోంగార్డ్స్

2 లో..

**చాలీచాలని జీతం... సమస్యల జీవితం..... సమానమైన విధులు.... అయినా తప్పని అధికారుల వేధింపులు.... ఇది కరీంనగర్ జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న హోంగార్డుల దుస్థితి. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో సమానమైన విధులు నిర్వర్తిస్తూ,సగం జీతానికే పని చేస్తూ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న హోంగార్డులకు బదిలీల పేరిట వేధింపులకు గురి చేస్తున్న బాగోతంపై వార్త ప్రత్యేక కథనం....**

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

**బదిలీలో అధికారి చేతివాటం:**

పోలీస్ శాఖలో సిబ్బంది కొరతను నివారించేందుకు హోంగార్డు విధానాన్ని ఎప్పటినుంచో అమలు చేశారు. పేరుకే పోలీస్ శాఖలో పని చేస్తూ ఖాకీ డ్రెస్ తొడిగిన హోంగార్డులకు మొదటి నుంచి సమస్యలే జీవితంగా రోజులు వెళ్లబు చ్చుతున్నారు. అధికారులకు సపర్యాలు చేయడం మొదలుకొని అన్ని పనులు చేయించు కుంటున్న అధికారులు హోం గార్డుల పట్ల ఆది నుంచి వివక్ష చూపు తూనే ఉన్నారు. చాలీచాలని జీతంతో జీవితం గడుపుతూ అధికారులకు అన్ని సమకూరుస్తూ.., విధులు నిర్వర్తిస్తూ సమస్యల సుడిగుండంలో హోంగార్డులు కొట్టు మిట్టాడుతుండగా బదిలీల పేరిట ఉన్నతాధికారులు తీసుకుంటున్న చర్యలు దిక్కు తోచని పరిస్థితుల్లోకి నెట్టివేశాయి. జిల్లా ల పునర్విభజన సమయంలో సిబ్బంది కొరతను సర్దుబాటు చేసేందుకు ఉమ్మడి జిల్లా నుండి వేరుపడిన జిల్లాలకు స్థాని కతను పక్కకు పెట్టి విధులు కేటా యిం చారు. ఇదంతా జరిగి 8 ఏళ్లు గడిచి పోయాయి. స్థానికతను గుర్తించాలని ఏళ్ల తరబడిగా ఉన్నతాధికారుల చుట్టూ తిరిగిన ఫలితం దొరకలేదు.

చివరకు ప్రభుత్వ పెద్దల నిర్ణయంతో పరస్పర బదిలీలకు అవకాశం ఉంటుందని వెసులుబాటు కల్పించడంతో అధికారులకు చేతివాటానికి తలుపులు తెరిచినట్లయింది. జిల్లాల కేటాయింపుతో స్థానికతను వదిలి 8 ఏళ్లుగా ఉద్యోగం చేసిన హోంగార్డులు బదిలీల్లో భాగంగా స్థానికులవుతామని భావించిన అధికారులు ఆ విషయాన్ని పక్కన పెట్టి తిరిగి స్థానికేతరులుగా బదిలీ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. బదిలీల పేరిట చేతివాటాన్ని ప్రదర్శిస్తూ అడిగినంత ఇస్తేనే ఇక్కడ ఉండొచ్చు



2 లో..

# రైతుల కంట.. కన్నీరు

**ఈదురు గాలుల వర్షం, రైతుల పాలిట శాపం**

**తడిసిపోయిన ధాన్యం ,శోక సంద్రంలో అన్నదాతలు**

కష్టపడి పండించిన పంటలు, కోతకు వచ్చిన సమయంలో ప్రకృతి కారణంగా. ఈ సంవత్సరం కూడా రైతుల కంట కన్నీరే మిగిలిస్తుంది. కనీసం పెట్టుబడి పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని రైతన్న కంటనీరు పెడుతు న్నారు. ఉరుములు మెరుపులు ఈదురుగాలుల తో కూడిన వర్షం కురిసింది శనివారం భారీ వేగంతో ఈదురుగాలులు వచ్చాయి. దీంతో కోతకు వచ్చిన వరి, నేలకు ఒరిగింది.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అరబోసిన వడ్లు తడిసి వరదకు వారి ధాన్యం మట్టిలో కలిసిముద్ద అయినవి. అనుకోకుండా వచ్చిన ఈదురు గాలుల కారణంగా రైతులు నష్టపోయారు.

ఎండపల్లి,ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా శనివారం కురిసిన వర్షంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో తూకానికి తీసుకువచ్చిన ధాన్యం తడిసిపోయింది. ఆరబోసిన ధాన్యం తేమశాతం వచ్చి మరో నాలుగు ఐదు రోజుల్లో తూకానికి వేద్దాం అనుకున్న తరుణంలో కురిసిన



2వ పేజీలో...

# పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఈ నెల 13 వ తేదీన ఉదయం 11 గంటల నుంచి పరీక్ష**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

ఈ నెల 13 వ తేదీన పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పాలిసెట్ నిర్వహణ పై ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం

# విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలి

**సిపి గౌస్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ టౌన్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో విసబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సిపి గౌస్ ఆలం సూచించారు. శనివారం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కరీంనగర్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సిపి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూబస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు,



2వ పేజీలో...

# అధికారి చేతివాటం

(మొదటి పేజీ తరువాయి..)

లేదంటే మరో జిల్లాకు బదిలీ చేస్తామని బెదిరింపులకు గురిచేస్తుండడంతో హోంగార్డులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. జిల్లా కేంద్రానికి రావాలంటే 50 కిలోమీటర్లు ప్రయాణించే హోంగార్డులకు బదిలీల పేరిట మరో జిల్లాకు బదిలీ చేస్తామని అడిగినంత ఇవ్వకుంటే బదిలీలు తప్పవని ఉన్నతాధికారి జారీ చేసిన హుకుం తో అయోమయం నెలకొంది.

**బదిలీల పేరిట వేదింపులు:**

జిల్లాల పునర్విభజన జరగకముందు జిల్లాలో పనిచేసిన హోంగార్డులు విభజన తర్వాత వేరే జిల్లాలకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఇప్పుడు బదిలీల పేరిట వారిని తిరిగి జిల్లాలు మారుస్తామని అనధికార ఆదేశాలు ఇవ్వడంతో చాలీచాలని జీతంతో జీవితాలు గడుపుతున్న హోంగార్డులు ఆ అధికారికి అడిగినంత ఇచ్చుకునేందుకు సిద్ధపడుతున్నారు.

**రిజర్వ్ ఇన్స్పెక్టర్లదే పెత్తనం:**

హోంగార్డు విభాగానికి రిజర్వ్ ఇన్స్పెక్టర్ బాధ్యుడిగా ఉంటాడు. విధులు కేటాయించడం బదిలీలు చేయడం అన్ని అతని పరిధిలోని అంశమే. నామమాత్రంగా ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి జరుగుతున్న ఈ బదిలీల్లో కరీంనగర్ కమిషనరేట్ లోని ఒక ఇన్స్పెక్టర్ చేతివాటం ప్రదర్శించడంపై బాహాటంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. కరీంనగర్ స్థానికుడై ఉండి సిరిసిల్ల జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డులు తిరిగి కరీంనగర్ కు వచ్చేందుకు బదిలీల్లో అవకాశం కోరగా వారిని సర్దుబాటు చేసే పేరిట కరీంనగర్ లో స్థానికంగా ఉన్న వారిని అక్కడికి పంపేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ బదిలీల పేరిట ఒక్కో హోమ్ గార్డ్ నుంచి 20 నుంచి 30 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లువిశ్వసనీయ సమాచారం. బదిలీలకు అంగీకరించిన హోంగార్డులు అడిగినంత డబ్బు ఇవ్వడంతో ఇదే అవకాశంగా భావించిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ బదిలీలకు అవకాశం లేని హోంగార్డులను కూడా వేరే జిల్లాకు బదిలీ చేస్తామని ఫోన్లు చేయించి మరి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విభజన సమయంలో సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు వెళ్లిన హోంగార్డులకు అక్కడి ఉన్నతాధికారులు ఇన్సూరెన్సులు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో అక్కడే స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. తాజాగా బదిలీల పేరిట వేరే జిల్లాకు పంపిస్తామని ఇన్స్పెక్టర్లు బెదిరింపులకు గురి చేయడంతో అడిగినంత ఇచ్చుకునేందుకు సిద్ధమయ్యారు. చాలీచాలని జీతంతో జీవితం గడుపుతున్న కొంతమంది హోంగార్డులు డబ్బులు ఇచ్చుకోలేక ఉద్యోగాన్ని కూడా వదులుకునేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.

జిల్లా పోలీసు ఉన్నతాధికారులు హోంగార్డుల బదిలీల పేరిట రిజర్వ్ ఇన్స్పెక్టర్లు చేస్తున్న అవినీతిపై దృష్టి సారించకపోతే దయనీయమైన పరిస్థితి గడుపుతున్న హోంగార్డులకు దిక్కు లేకుండా పోతుంది. బదిలీల పేరిట కాకుండా విధుల కేటాయింపుల్లోని నెల నెల మామూలు ఇస్తేనే విధులు కేటాయించడం జరుగుతుందని లేదంటే అధికారి కార్యాలయంలో సేవలు చేయడం విధుల కోసం ఎదురుచూడడం తప్ప మరో మార్గం లేదని హోంగార్డులు వాపోతున్నారు. ఇప్పటికైన ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, పూర్తి స్థాయిలో విచారణ చేపడితే నిజ నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు..చూడాలి మరి పోలీస్ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై ఏ విధంగా స్పందించి హోంగార్డులకు న్యాయం చేస్తారో....

# రైతుల కంట.. కన్నీరు

(మొదటి పేజీ తరువాయి..)

వర్షానికి ధాన్యం తడిసిపోయి రైతులను ఆవేదనకు గురిచేసింది. ఎండపల్లి మండలంలో శనివారం ఎండగా ఉండి ఒక్కసారిగా వర్షం కురిసింది. దీంతో అమ్మకానికి తీసుకువచ్చిన ధాన్యం తడిసిపోయింది. మండలంలో పాత గూడూర్, రాజారాంపల్లి పలు,గ్రామాలలో వరి ధాన్యం వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. ధాన్యాన్ని తడవకుండా కవర్లు కప్పడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు లేక రైతులు కిరాయికి తీసుకువచ్చి ధాన్యాన్ని కాపాడుకుంటున్నారు. పూర్తిగా ఆరిన ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. కాగా కొనుగోలు కేంద్రాల సమాచారం కొరకు నిర్వహకులను చరవాణిలో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు,

# విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రార్థనా మందిరాలు, షాపింగ్ కాంప్లెక్సు, మార్కెట్ ప్రాంతాల వంటి రద్దీ ప్రదేశాల్లో విసబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు పెంచాలని ఆదేశించారు. ప్రధాన కూడళ్ల వద్ద స్టాటిక్ పికెట్స్ తో పాటు పలుచోట్ల వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులను విచారించి వారి వేలిముద్రలు సేకరించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక పోలీసులతో పాటు డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ ల సిబ్బంది కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తనిఖీల్లో పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ లను వినియోగించాలన్నారు. ముఖ్యంగా ప్రజలు ఎక్కువగా సంచరించే బస్టాండ్లు, ప్రార్థనా మందిరాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును క్రమంగా పర్యవేక్షించాలని సూచించారు. నిరంతర పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహించాలని, సోషల్ ఎలిమెంట్స్, మత విద్వేషాలు రెచ్చగొట్టేవారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బస్టాండ్లు, ప్రధాన కూడళ్ల వద్ద పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్ ద్వారా అనుమానిత వ్యక్తులు లేదా వస్తువుల గురించి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు, సూచనలు ఇవ్వాలని తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు కాల్ చేయాలని ప్రజలకు సూచించాలని కోరారు. ముఖ్యమైన, సున్నితమైన ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచాలని, సోషల్ మీడియాపై నిరంతర నిఘా ఉంచడం అవసరమని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ (వన్ టౌన్), సృజన్ రెడ్డి (టూ టౌన్), జాన్ రెడ్డి (త్రీ టౌన్), మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశానికి విద్యార్థులకు జిల్లాలో ఈ నెల 13 వ తేదీన ఉదయం 11 నుంచి 1.30 గంటల వరకు టీజీ పాలిసెట్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

**ఏడు కేంద్రాలు... .2136 మంది విద్యార్థులు....**

జిల్లాలో మొత్తం 2136 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, వీరి కోసం 7 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి కేంద్రంలో సీ సీ కెమెరా తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రశ్నా పత్రాల తరలింపు అవసరమైన బందోబస్తు కల్పించాలని, కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని పోలీసులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సెస్, వైద్య అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ , జిల్లా వైద్యాధికారి డా.రజిత, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, సెస్, ఆర్.టి.సి, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జగిత్యాలకు మంత్రి రాజనర్సింహా రాక

## మెడికల్ కాలేజీ , నర్సింగ్ కాలేజీ సందర్శన అధికారులతో రివ్యూ మీటింగ్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి రాజన్నరసింహ ఆదివారం జగిత్యాల లోని మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ఆస్పత్రి పరిశీలించనున్నారని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుకుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని స్థానిక మెడికల్ కాలేజీ గెస్ట్ హౌసులో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ....ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు తీర్పు తర్వాత శాసనసభలో చట్టపరంగా శాసనం చేసి వర్గీకరణ ఫలాలు మాదిగ ఉప కులాలకు అందే విధంగా చేయడంలో

రాష్ట్ర మంత్రి వర్యులు రాజనర్సింహ కీలకంగా వ్యవహరించారనీ, గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ లేకపోవడం వల్ల మాదిగలకు మరియు ఉపకులాలకు తీవ్ర నష్టం వాటిల్లిందనీ,ప్రస్తుతం మన దేశం పాకిస్తాన్తో యుద్ధం చేస్తుందని,ఈ క్లిష్ట సమయంలో మన భారత ఆర్మీకి సంపూర్ణ మద్దతు జిల్లా కాంగ్రెస్ పక్షాన ఉంటుందనీ,ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్రమంత్రి దామోదర్ రాజనర్సింహ మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలకు సంబంధించిన సమస్యలపై ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు...

ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధర రమేష్ బాబు , మాజీ కౌన్సిలర్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన సింగరేణి జిఎం

***కోల్ బెల్ట్, మే 10, ప్రభాతవార్త***

భూపాలపల్లి పట్టణంలోని కృష్ణ కాలనీ అంబేద్కర్ స్టేడియం లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరాన్ని నెల పాటు నిర్వహించడం జరుగుతుందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా సెక్రెటరీ సురిమిళ్ళ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా భూపాలపల్లి సీఐ నరేష్ హాజరయ్యారు. ఏరియా జిఎం మాట్లాడుతూ సింగరేణి క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని, వారి అభివృద్ధికి తోడ్పడు అందిస్తుందని, మరియు క్రీడాకారులకు కావలసిన వసతి సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా భూపాలపల్లి సిఐ మాట్లాడుతూ క్రీడలు యువకులకు మానసిక ఉల్లాసమే కాక శారీరక దృఢత్వాన్ని కలిగిస్తుందని క్రమశిక్షణ నేర్పిస్తుందని ఆయన తెలియజేశారు, యువత మత్తు పానీయాలకు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స. శ్రీనివాస్,జిమ్ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, కోచ్ లు రాజ్ కుమార్, తిరుపతి మరియు సుమారు 90 మంది శిక్షణ క్రీడాకారులు పాల్గొన్నారు.

# నాలుగు కోడ్‌లతో కార్మిక వర్గానికి తీవ్ర నష్టం

**దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయండి**

**సమ్మె వాల్ పోస్టర్స్‌ను విడుదల ఎఐటియుసి నాయకులు**



గోదావరిఖని, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్‌లను అమలు కోసం ప్రవేశ పెట్టిందని, దీని వల్ల దేశంలో ఉన్న కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ అన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, గతంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణిలో కూడా కాంట్రాక్టు కార్మికులు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి రాష్ట్ర కమిటీ పంపిన సమ్మె వాల్ పోస్టర్స్ ను ఆయన పలువురు నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక వర్గాన్ని బానిసత్వ పరిస్థి తులను పెంపొం దించే విధంగా ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గత కొన్ని సంవత్సరాలుగా కార్మిక కోడులను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని, కార్మికుల ప్రయోజనాలను, చట్టాలను కాపాడాలని దేశ వ్యాప్తంగా 27 సార్లు సమ్మె చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో దాదాపు 50 కోట్ల మంది కార్మికులు పాల్గొననున్నారని, దీన్ని బట్టి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతుందని ఆయన అన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, వారి సంక్షేమం కోసం, ఉద్యోగ భద్రత కోసం ఈ సమ్మెలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు అబ్దుల్ ఘని, సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్ళపెల్లి మల్లయ్య, నాయకులు కెజెపాల్ రెడ్డి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో డాగ్, బాంబ్ స్క్వాడ్ విస్తృత తనిఖీలు

**-అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా తనిఖీలు**

**-పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

భారత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ పర్యవేక్షణలో సబ్ డివిజన్ సిబ్బందితో పెద్దపల్లి రైల్వే స్టేషన్, బస్టాండ్ ఎక్కువ జన సంచారంతో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్స్ స్క్వాడ్ బృందాలతో శనివారం రాత్రి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. లగేజ్, పార్సిల్స్, బ్యాగ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్, బాంబు స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాల న్నారు. అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే, వస్తువులు కనిపిస్తే, సందేహాస్పదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసు కోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థి తులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, సిఐ కొండపాక ప్రవీణ్, ఎస్ఐలు జె.లక్ష్మణ్ రావు, బుద్దె మల్లేష్, మధూకర్, నరేష్ తదితరులున్నారు.

## మండల టాపర్‌ను సన్మానించిన పూర్వ విద్యార్థులు

ప్రభాతవార్త-ఎలిగేడు:



ఇటీవల ప్రకటించిన పదో తరగతి పరీక్షల్లో 549 మార్కులు సాధించి ఎలిగేడు మండల టాపర్ గా నిలిచిన ఎలిగేడు గ్రామానికి చెందిన కోడూరి సాహిత్యను శనివారం పూర్వ విద్యార్థులు శాలువాతో సన్మానించి మొమెంటును అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల కలలను ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెట్టిన సాహిత్య ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థానానికి చేరుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండిగ రాజ నరసయ్య మాజీ వార్డు సభ్యుడు మామిడాల రమేష్ కవ్వంపల్లి నారాయణ బుర్ర రాజు తాటి పెల్లి సతీష్ బాబు రామచంద్రం సాహిత్య తల్లిదండ్రులు ఓం ప్రకాష్ సంధ్యారాణిలు పాల్గొన్నారు

## హైదరాబాద్‌కు తరలిన జిల్లా పంచాయతీ కార్యదర్శులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




హైదరాబాద్‌లో తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆత్మీయ సమ్మేళనానికి పెద్దపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శులు శనివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎడిపల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శి ఎస్‌డి అంజాద్ పాషాలు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు సమస్యలను మంత్రులకు విన్నవించడంతోపాటు పని ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించేలా సహకరించాలని కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కమిటీ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను మంత్రి సీతక్క, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు రాజ గోపాల్ రెడ్డి, హర్ష వర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాంలు ఆవిష్కరించారు.

## అదుపుతప్పి లారీ బోల్తా

ఓదెల-ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఎమ్మెస్ టు ద్వారా కొనుగోలు చేసిన వరి ధాన్యం 649 బస్తాలను ఏపీ 29 టి ఏ నెంబర్ గల లారీని ఓదెల నుండి సుల్తానాబాద్ శ్రీ సాయి శంకర్ రైస్ మిల్లు కు ధాన్యం తరలిస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న





మహిళను తప్పించబోయి లారీ అదుపుతప్పి లారీ బోల్తా పడడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపినారు

# నేరాలు-దారుణాలు

## ఉపాధిహామీ కూలీ మృతి

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలంలోని వీరాపూర్‌గ్రామానికి చెందిన ఏగోలపు రాములు అనే ఉపాధి హామీ కూలి గుండె పోటుతో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.వారి వివరాల ప్రకారం మృతుడు రాములు ఈ నెల 8న ఉదయం గ్రామంలో జరిగే ఉపాధి హామీ పథకం పనికి వెళ్ళాడు.అక్కడే పని చేస్తుండగా సుమారు 9గంటల సమయంలో గుండెలో నొప్పి రావడంతో పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ సూచన మేరకు కుటుంబ సభ్యులు రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చారు.అతని పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని సూచించగా కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ సైతం వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదర బాద్ గాంధీ ఆసుపత్రి కి తరలించారు.కాగా శనివారం అనగా ఈ రోజు ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.కాగా మృతుడు కుటుంబం పేద కుటుంబం కావున కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామ శివారులో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై మామిడాల సురేందర్ తెలిపారు పోలీసులు అందించిన వివరాల ప్రకారం అర్నకొండ గ్రామానికిచెందిన చికట్ల శంకరయ్య (50) అర్నకొండ శివారులోని మామిడి తోటలో నీళ్లు కట్టి కమ్మరిఖాన్‌పేట ఎక్స్‌రోడ్ వద్ద గల టీ స్టాల్‌లో టీ తాగి రోడ్డు దాటుతుండగా ధర్మారం నుంచి కరీంనగర్ వైపు వస్తున్నా ఎధో గుర్తు తెలియని వాహనాన్ని డ్రైవర్ నిరక్ష్యంగా,అజాగార్థగా నడుపుతు టక్కర్ ఇవ్వగా రోడ్డుపై కిందపడి తల వెనుకభాగంలో గాయం అవ్వగా స్థానికులు 108 కి కాల్ చేసి అంబులెన్స్‌లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.చికిత్స పొందుతు శంకరయ్య చనిపోయాడని, శంకరయ్య కూతురు ప్రేమలత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ తెలిపారు.

## దొంగతనం కేసులో ఇద్దరు అరెస్టు

**స్వాధీన పరుచుకున్న 15 కిలోల ఇత్తడి సామాగ్రి**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

దొంగతనం చేసిన ఘటనలో ఇద్దరు దొంగలను 24 గంటలు గడవక ముందే సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మీ నృసింహ నంబలాద్రి దేవాలయంలో అర్ధరాత్రి ఇద్దరు దొంగలు చోరీకి పాల్పడగా పెద్దపల్లి శాంతినగర్ లో ఉంటున్న జూలపల్లి మండలం తెలుకుంట గ్రామానికి చెందిన కుర్ర రవి, అతని మిత్రుడు పెద్దపల్లి శాంతినగర్ కు చెందిన ఆటో డ్రైవర్ ఎండి అన్వర్ ఇద్దరు కలిసి సులభంగా డబ్బులు సంపాదించి జల్సాగా జీవించాలని ఆలోచనకు వచ్చారని గతంలో రవి కి దొంగతనంలో అనుభవం ఉండడంతో దొంగతనానికి పాల్పడితే జల్సాగా బతకవచ్చని ఆలోచనతో దేవునిపల్లి లక్ష్మీ నృసింహ నరసింహా స్వామి ఆలయం వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు రెక్కీ నిర్వహించి దేవాలయంలో గంగాళం తో పాటు యాగశాల వద్ద ఉన్న నాగే పడిగే రెండింటి బరువు 15 కిలోలు రెండు ఇత్తడివి చోరీకి పాల్పడి వాటిని విక్రయించేందుకు కరీంనగర్ తరలిస్తుండగా నారాయణపూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించారని, ఇద్దరిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు

# నిరుపేదల ప్రజల పక్షపాతి జువ్వాడి రత్నాకర్ రావు

### జువ్వాడి రత్నాకర్ రావు ఆశయాలను కొనసాగిస్తాం

కోరుట్ల, ప్రభాతవార్త :




నిరుపేదల ప్రజల పక్షపాతి జువ్వాడి రత్నాకర్ రావని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు అన్నారు. కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో జువ్వాడి రత్నాకర్ రావు 5వ వర్ధంతి వేడుకలను కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద గల మాజీ మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహం వద్ద నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శేఖర్ రావులు రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహానుభావులు రత్నాకర్ రావు అన్నారు. రత్నాకర్ రావు అనుక్షణం పేద ప్రజల కోసం పరితపించేవారని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సింది ఉందని, తాము తమ తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రత్నాకర్ రావు ఆశయ సాధన కోసం నిరంతరం పాటు పడుతూ నియోజక వర్గంలోని ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటామన్నారు. ప్రతి ఏటా రత్నాకర్ రావు వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్మికులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, కోరుట్ల నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## బీడీ పరిశ్రమ యజమానులకు సమ్మె నోటీస్ అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు. శనివారం స్థానిక సి. ప్రభాకర్ భవన్లో మాట్లాడుతూ కేంద్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు అవలంబిస్తూ స్వతంత్రం పూర్వం బ్రిటిష్ పాలకులతో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్పొరేట్ ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న విధానాలకు నిరసనగా భారతదేశంలోని జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్ల మేరకు ఈ నెల 20వ తారీకున దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో బీడీ కార్మికులు పాల్గొంటారన్నారు. బీడీ పరిశ్రమ యజమా నులకు సమ్మె నోటీసును నిజామాబాద్ లోని యజమానుల ప్రతినిధులకు అందజేశా మన్నారు. ప్రధానంగా కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు కనీస పెన్షన్ 6000 ఇవ్వాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వ్యవసాయ రైతు సంఘాల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ సమ్మెలో పాల్గొం టున్నామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి గోవర్ధన్, నేతలు ఎండి ముక్రం, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు

## వీర జవాన్ మురళీ నాయిక్‌కు గడి పాఠశాల విద్యార్థుల ఘన నివాళులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రాథమిక పాఠశాల యస్, ఆర్, యస్, పి, క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య సాగుతున్న పోరులో వీర మరణం పొందిన వీర జవాన్ మురళీ నాయక్ ఆత్మ శాంతి చేకూరాలని విద్యార్థులచే ఒక నిమిషం మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు విద్యార్థులను మాట్లాడుతూ దేశ రక్షణలో వీర జవాన్ మురళీ నాయక్ ప్రాణ త్యాగం మరువలేనిదని కొనియాడారు. దేశ సరిహద్దుల్లో దేశ రక్షణకై ఆయన చూపిన ధైర్య సాహసాలు దేశానికే గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఆర్మీ జవాన్‌కు నివాళులర్పించిన జువ్వాడి బ్రదర్స్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



పాకిస్తాన్ ఉగ్రవాదుల చేతుల్లో వీర మరణం పొందిన జవాన్ బానోత్ మురళి నాయక్ మృతికి సంతాపం తెలియజేస్తూ కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో కొవ్వొత్తులతో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శేఖర్ రావులు నివాళులర్పించారు. జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు దేవుడు ధైర్యం కల్పించాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మేడిపల్లి, ప్రభాతవార్త :

మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ లో మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై మిట్టపల్లి సుప్రియ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతదేహంపై పసుపు పచ్చ పొడవు గీతల చొక్కా, మెడలో రుద్రాక్ష మాల ఉందని, ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం తెలుపాలన్నారు.



# కోరుట్ల వార్త

## భారత ఆర్మీ క్షేమం కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

ప్రభాతవార్త కథలాపూర్:



కథలాపూర్ మండలంలోని దుంపేట గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం భారత ఆర్మీ క్షేమం కోరి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్ లు మాట్లాడుతూ మన భారత ఆర్మీ క్షేమార్థమై, ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలుపుతూ మన దయాది దేశమైన పాకిస్తాన్ అఖండ భారతం నుండి పాకిస్తాన్ గా ఏర్పడిన సమయం నుండి, ఉగ్రవాదం అనే భూతాన్ని పాకిస్తాన్ పెంచి పోషిస్తూ, సమయం దొరికినప్పుడల్లా భారతదేశ పై ఉగ్రవాదాన్ని ఉసిగొలుపుతూనే ఉంది. అలాంటి ఉగ్రవాదాన్ని సమూలంగా భూస్థాపితం చేయడానికి మన భారత ఆర్మీకి దేవుడు ఆయురారోగ్యాలు ప్రత్యర్థిని ఎదుర్కొనుటకు కావలసిన మనోధైర్యాన్ని అందించి భారతదేశాన్ని విజయపథంలో నిలపాలని, ఎవరైతే యుద్ధంలో అమరులైనారో అట్టి కుటుంబాలకు ఆ భగవంతుడు ఓదార్పును కలిగించాలని, ఈ సందర్భంగా ఆ స్వామి వారిని కోరుకున్నట్లు వారు తెలిపారు, ఈ పూజ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వ్యగ్యారపు శ్రీహరి, కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు లింగ గౌడ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్, అంగ మహేష్, ఎండి మొయినొద్దీన్,తీగల రాజారెడ్డి, ఆకుల పెద్ద గంగారెడ్డి, శ్రీరాముల రవి, తీగల నరేష్ రెడ్డి, శృంగారపు రమేష్, తునికి ప్రేమ్ కుమార్,తీగల సంజయ్, రిస్వంత్, తునికి ఋత్విక్, తోట సిద్దు, శ్రీరాముల ఈశ్వర్, తలారి మోహన్, ఏఎంసి డైరెక్టర్ జవాజి చౌదరి, భూ పెల్లి సాయాబు, భూ పెల్లి రాజా గంగారాం, మొయినుద్దీన్,మండల, గ్రామ స్థాయి , వివిధ హోదా నాయకులు ,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టణంలో సాధారణ తనిఖీలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని జనావాసాల ప్రాంతాలు అయినా బస్టాండ్, కిసాన్ షాపింగ్ మాల్, ఆర్బి హోటల్, పూజ స్వీట్ హౌస్ వంటి ప్రాంతాల్లో సాదరణ తనిఖీల్లో భాగంగా డాగ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. ఆ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, జనాలు రద్దీ ఉండే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్నప్పుడు 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

# కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త:



భారత్ పాకిస్తాన్ యుద్ధంలో విజయం సాధించేందుకు భారత సైనికులకు శక్తిని ప్రసాదించాలని జగిత్యాల లోని ధరూర్ క్యాంపు లోని కోదండరామాలయంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు , జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ లు ప్రత్యేక పూజలు చేశారు. సీత కన్నీరు రావణ సంహారానికి కారణమైతే ద్రౌపతి కన్నీరు కురుక్షేత్ర యుద్ధం కరణమైందన్నారు. సామాన్య భారతీయ మహిళ కన్నీరు ఆపరేషన్ సింధు కు కారణం అని పేర్కొన్నారు . ఇలాంటి సందర్భాలలో కులమతాలకు పార్టీలకు అతీతంగా భారతదేశం ఐక్యతను చాటాలని అన్నారు. పాకిస్తాన్ కాల్పుల్లో వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ కి నివాళులు అర్పించారు. అనంతరం టీటీడీ నుండి మంజూరైన 10 లక్షల రూపాయల ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు . కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక, ప్రవీణ్ ,మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ ,మాజీ జడ్పీటీసీ మహేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, వొళ్ళెం మల్లేశం, తుమ్మ గంగాధర్, నాయకులు వెంకటేశ్వర్ రావు, చింత గంగాధర్ ,అది రెడ్డి, ప్రతాప్ ,వేణు ,హరీష్ ,ప్రశాంత్ రావు, గాజుల శ్రీనివాస్ అనురాధ ,శిరీష, ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి ,కమిటీ సభ్యులు ,మహిళలు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త



# డాక్టర్ కాయితి శంకర్ కు వెల్దుర్తి అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



సామాజిక సేవా విభాగంలో డాక్టరేట్ అవార్డును టొలాసా మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ డాక్టర్ కాయితి శంకర్ కు ఏప్రిల్ 27న మహారాష్ట్ర నాసిక్ లో గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేయగా జగిత్యాల రూరల్ వెల్దుర్తి గ్రామ అంబేద్కర్ మాల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ డాక్టర్ కాయితి శంకర్ ను మాల సంఘ భవనంలో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ కాయితి శంకర్ మాట్లాడుతూ సమాజంలో తాను చేసిన సేవలను గుర్తించి అవార్డు ప్రదానం చేశారని తెలిపారు తాను నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడి పోరుటాలు చేశానని కాని నేటికీ సమాజంలోని పేద ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు రాజ్యాంగం అమలులో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు సమాజంలో అసమానతలు కులవివక్ష అంటరానితనం నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కోరారు భారత రాజ్యాంగం ప్రకారం సమాజంలో ప్రజలు అందరూ సమానమే అని తెలిపారు తనను గౌరవించి సత్కరించిన వెల్దుర్తి గ్రామ అంబేద్కర్ మాల సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఏదైనా సమస్యలు వచ్చినపుడు వారి వెంట ఎళ్ళవేలలా ఉంటానని తెలిపారు ఈకార్యక్రమంలో ఎస్ ఎస్ డి జిల్లా కార్యదర్శి మెట్టు దాస్ పొట్ట రాజలింగం మాల సంఘం అధ్యక్షులు కండ్ల లక్ష్మణ్ ఉపాధ్యక్షులు దమ్మ నారాయణ ప్రధాన కార్యదర్శి పల్లె రవి సభ్యులు ముద్దమల్ల లక్ష్మి రాజం కండ్ల చంద్రయ్య దమ్మ ముత్తయ్య, నర్సయ్య కండ్ల గణేష్ కొడిపెల్లి విష్ణు వర్ధన్ కండ్ల కళ్యాణ్ పసుల చందు కొడిపెల్లి స్వప్న అంజవ్వ అమ్మవ్వ లచ్చవ్వ మల్లవ్వ రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాజీపేటలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ హనుమాజీపేట గ్రామంలో పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా శనివారం 30 తెల్లజాతి పశువులకు 131 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం, మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావని వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్లు గంగాధర్, నరేష్ ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుప్రజ, మాజీ సర్పంచ్ బొడ్డు దామోదర్ ,ఆఫీస్ సబార్డినేట్స్ రాజు, గంగయ్య, రాములు ,వెంకటమ్మ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ హస్నాబాద్ గ్రామానికి చెందిన సనుగుల తిరుపతి ఇటీవల కరెంటు షాక్ తో మృతిచెందాడు . తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరైన 50 వేల చెక్కును ,4 లక్షల 50 వేల బాండ్ ను వారి కుటుంబ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అందజేసారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నష్టపరిహార చెక్కు కుటుంబానికి కొంత ఆర్థికంగా అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, ఏ డి ఈ జవహర్ నాయక్ ,నాయకులు వెంకట్రాజం ,సాగర్ రావు ,సొల్లు సురేందర్ ,శ్రీనివాస్ రెడ్డి ,సుషీన్ ,అంజన్న, అంజి రెడ్డి, టిఆర్ వికెఎస్ డివిజన్ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్


సారంగాపూర్,ప్రభాత వార్త:



మండలము లో ని లచ్చక్కపేట గ్రామానికి చెందిన ఆకుల రమేష్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించాడు. విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రమేష్ గౌడ్ కుటుంబ సభ్యుల ను పరామర్శించారు.తమ సానుభూతి ని తెలిపారు.ఆయన వెంట కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,మాజీ సర్పంచ్ రమణ రావు,పి ఆర్టీయూ జిల్లా అధ్యక్షులు ఆనంద్ రావు,నాయకులు ఆకుల తిరుపతి,తోట మల్లయ్య,శ్రీధర్,జంగిలి మహేష్,నగునూరు మాజీ ఉప సర్పంచ్ రాజం,తదితరులు ఉన్నారు.

# ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ హైదర్ పల్లె గ్రామంలో నూతంగా నిర్మించిన డి ఎల్ ఆర్ కన్వెన్షన్ ను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం ప్రారంభించారు . కన్వెన్షన్ ప్రారంభించిన అనంతరం డిఎల్ఆర్ కన్వెన్షన్ యజమాని దారుకోట శేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారులు ఎఫ్ఐఆర్ కాపీలు, ఫొటోలు ఇవ్వాలి

ముత్తారం, ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు వారిపై నమోదైన కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీతోపాటు ఉద్యమంలో పాల్గొన్న ఫొటోలను ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమా శ్రీనివాస్, మంథని నియోజక వర్గ ఇన్ఛార్జి గోగుల రాజిరెడ్డి దీనిపై ఆదేశాలు జారీ చేశారని, ఉద్యమకారులు ఎఫ్ఐఆర్ కాపీతోపాటు ఉద్యమంలో పాల్గొన్న ఫొటోలను ఈ నెల 15లోపు అందజేయాలని సూచించారు.

# మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు సేవలు మరువలేనివి

రాయికల్, ప్రభాతవార్త:



దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని గాంధీచౌక్ వద్ద దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మోనం పాటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయం చేశారని ఆయన సిద్ధాంతాలు నేటికి అనుసరణీయమన్నారు.అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించే వారని,ఆయన ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు బాపురపు నర్సయ్య,ఏద్దండి దివాకర్,బత్తిని భూమయ్య,శంశీర్,వాసం దిలీప్,షాకీర్,కడకుంట్ల నరేష్,కొత్తపెల్లి గోపాల్,గుండేటి ఆనందం,రాకేష్ నాయక్,జక్కుల రవీందర్,సాయి,బాలరాజ్ ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ రాజకీయాలకు ప్రతిరూపం రత్నాకర్ రావు

**కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు**

**మెట్‌పల్లి డివిజన్ పరిధిలో ఘనంగా రత్నాకర్ రావు వర్ధంతి కార్యక్రమాలు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మాజీ మంత్రి, స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు నిస్వార్థ రాజకీయాలకు ప్రతిరూపం అని, ఆయన ఆరు దశాబ్దాల రాజకీయ రంగంలో మచ్చలేని రాజకీయ నేతగా గుర్తింపు పొందారని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మెటుపల్లి డివిజన్ పరిధిలోని మెటుపల్లి పట్టణంతో పాటు, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెటుపల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో జువ్వాడి రత్నాకర్‌రావు 5వ వర్ధంతి వేడుకలు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రత్నాకర్‌రావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన సేవలను కొనియాడారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా హమాలి, జాడు కార్మికులకు మజ్జిగ, శీతల పానీయాలు అందచేశారు. అనం తరం జువ్వాడి నర్సింగరావు మాట్లా డుతూ.. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి మా నాన్న రత్నాకర్ రావు పశు వైద్య కళా శాలతో పాటు, అత్యధిక అభివృద్ధి పనులు చేయ డం జరిగిందని, సర్పంచ్ స్థాయి నుంచి రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ఆయన అలుపెరుగని రాజకీయ ప్రయాణం కొనసాగించారన్నారు. అధికారం ఉన్నా అన్ని వర్గాల ప్రజలకు ఆయన ఆపద్బాంధవుడు అయ్యారని, మారుమూల గ్రామాల్లో సైతం ఆయన కలియతిరిగటంతో పాటు, బడుగు బలహీనవర్గాలకు తాగు, సాగు నీరు, కూడు, గూడు కల్పించడమే ఆయన లక్ష్యం అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జువ్వాడి చంద్రశేఖర్ రావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, జెట్టి లింగం, అల్లూరి మహేందర్ రెడ్డి, ఆకుల లింగారెడ్డి, ఎర్రోళ్ల హన్మాండ్లు, పూదరి నర్సాగౌడ్, నాయిని సురేష్, జెట్టి లక్ష్మన్, తుమ్మనపల్లి రాంప్రసాద్, మర్రి సహదేవ్, పిప్పెర రాజేష్, షేక్ మహమ్మద్, మోతీం, షకీల్, మహేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## అదునపు తరగతి గదుల నిర్మాణనికి నిధులు మంజూరు

కథలాపూర్ ప్రభాతవార్త:

కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధునపు తరగతి గదుల నిర్మాణానికి 15 లక్షల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.. కాగ గతంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంలో విద్యార్థులు అదనపు తరగతి గది నిర్మాణం చేపట్టాల్సిందిగా కోరగా వెంటనే స్పందించి ప్రభుత్వ విప్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నిధుల నుండి 15 లక్షలు కేటాయించడం జరిగింది.. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రభుత్వ విప్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అమర జవాన్‌కు నివాళులు

మల్లాపూర్-ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలోని శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందున అమర జవాన్ మురళి నాయక్ గారికి నివాళులర్పించడం జరిగింది. దేశ భద్రతలో ప్రాణాలను సైతం లెక్క చేయ కుండా 14 మంది పాకిస్తాన్ సైన్యాన్ని మట్టుబెట్టి చివరికి ప్రాణలర్పించిన వీర జవాన్ కు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి. పుండ్ర శ్రీనివాస్ రెడ్డి. ఇట్టడి నారాయణ రెడ్డి, అనితడుపుల నర్సయ్య, గడ్డం మహిపాల్ రెడ్డి, రాజు, సిరిపురం రవీందర్, ,కోటగిరి ఆనంద్ గౌడ్, కిరణ్, సురేష్ మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ ఆహ్వానపత్రం ఆవిష్కరణ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్, చిట్టిపూర్, సాతారం, డబ్బా, మేడిపల్లి, గ్రామాల చౌరస్తాలలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమ ఆహ్వానపత్రాన్ని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశురాం గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక గీతకార్మికులతో కలిసి శనివారం పట్టణంలో ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్ మాట్లాడుతూ.. ఈనెల 12న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలు ఐదు ఆవిష్కరించడం జరుగుతుందని, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ధర్మపురి అరవింద్, నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు విగ్రహావిష్కరణ చేస్తారని, గీతా కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ గౌడ సంఘ నాయకులు, నియోజకవర్గ గౌడ సంఘ ప్రజలు అత్యధిక మంది పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆహ్వానం అందని వారు ఇదే ఆహ్వానంగా అనుకొని మన కార్యక్రమంలో మనం ముందు ఉండాలనే ఉద్దేశంతో అందరూ పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంపునూరి మల్లేశం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, గొల్లపల్లి రామాగౌడ్, రాష్ట్ర కార్యదర్శి రంగు రామాగౌడ్ ,జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, ఆరేళ్ళ నర్సాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో గొర్రెల కాపరి మృతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



వడదెబ్బ తగిలి పెద్దపల్లి మండల భోజన్నపేట గ్రామానికి చెందిన కుదుదుల సమ్మయ్య యాదవ్(55) గొర్రెల కాపరి మృతి చెందాడు. గొర్రెలు కాస్తూ జీవనోపాధి పొందే సమ్మయ్య యాదవ్ శుక్రవారం గొర్రెలను కాస్తుండగా ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తగిలి అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. దీంతో అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంటి పెద్దను కోల్పోవడంతో కుటుంబంలో రోధనలు

## ఘనంగా సీనియర్ జర్నలిస్టు వేణుగోపాల్ గౌడ్ జన్మదిన వేడుకలు

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో శనివారం జాతీయ దినపత్రిక ఈనాడు విలేకరి వేణుగోపాల్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా మిత్రులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ మండల కమిటీ అధ్యక్షులు జక్కోజు రమేష్ మాట్లాడుతూ వేణుగోపాల్ గౌడ్ సామాజిక సేవలో కీలకంగా వ్యవహరించిన తీరును ఆయన అభినందించారు, అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకల సందర్భంగా పలువురు విలేకరులు పాడిన పాటలు ఎంతో ఆకట్టుకున్నాయి, ఈ సందర్భంగా పలువురు చిన్నార్లు నృత్యాలు చేశారు,, ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రాజు జిల్లా కార్యవర్గ సభ్యులు గాజుల స్వామి జర్నలిస్టులు సత్యనారాయణ భూమన్న సత్యం అర్జున్, యువత నాయకులు పందాల పరుశురాములు గౌడ్, సురేష్ రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మానకొండూరు సిఐ సంజీవ్**

మానకొండూర్, ప్రభాతవార్త :

భారత్ పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు శనివారం రాత్రి కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారి పల్లె మీది బస్టాండ్ వద్ద, మండల కేంద్రంలోని తూర్పు దర్వాజా, పలు గ్రామాలలోని ప్రధాన చౌరస్తాల వద్ద స్థానిక పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మానకొండూరు సిఐ సంజీవ్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మండలంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపల్ ఆధ్వర్యంలో అనాధ శవానికి అంత్యక్రియలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో రెండు రోజుల క్రితం సాయిరాం కాలనీలో రోడ్డుపై గుర్తుతెలియని అనాధ శవం పడి ఉండటాన్ని గమనించి మెట్పల్లి గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీలో అనాధ శవం భద్రపరచడం జరిగింది. బంధువులు ఎవరు రానందున పోలీసుల సహకారంతో మెట్పల్లి ప్రభుత్వ హాస్పిటల్లో నుండి తీసుకెళ్లి మున్సిపల్ సిబ్బంది ద్వారా శనివారం అనాధ శవను ఖననం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముజీబ్, ఏఎస్ఐ ఎంఏ బేగ్, పారిశుధ్య సిబ్బంది సాయిలు, గోపి, మునుగురు సాయన్న పాల్గొన్నారు

## భారత ఆర్మీ జవాన్ మురళి నాయక్ కు నివాళి

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండల కేంద్రంలో శనివారం రోజు రాజకీయ పార్టీల కాతీతంగా దేశ భద్రత దృశ్య పహల్గంలో జరిగిన పాకిస్తాన్ ఉగ్రవాదుల కాల్పుల్లో చనిపోయిన పర్యాట కులకు బదులుగా ఆపరేషన్ సింధూర్ లో భాగంగా జరుగుతున్నా భారత్ పాకిస్తాన్ యుద్ధంలో వీర మరణం పొందిన ఆర్మీ జవాన్ మురళి నాయక్ కు కొవ్వొత్తులతో మండలాలంలో ర్యాలీ తీసి అయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వీర మరణం పొందిన జవాన్ కుటుంబానికి భాజపా ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి తెలిపిన నాయకులు దేశభద్రత కొరకు అమరులైన ప్రతి జవాన్ కు నివాళులు అర్పించడం జరిగింది

## రామన్న పల్లె లో ఉచిత కంటి వైద్య శిబిరం

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం పట్టణంలోని భవాని హాస్పిటల్ వారి సౌజన్యంతో గ్రామస్తులకు డాక్టర్ సాగర్ ఉచిత కంటి పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహించి గ్రామస్తులకు ఉచితంగా మందులు,కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భవాని హాస్పిటల్ వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడు లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పంచాయతీ కార్మికులు పిలుపునిచ్చారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మెలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మిక మండల శాఖ అధ్యక్షుడు అక్కల అంజయ్య, ఉపాధ్యక్షుడు సకులవ్వ, సలహాదారుడు బరిగల బిక్షపతి, కార్మికులు రవి ఎల్లయ్య లక్ష్మి ఎల్లయ్య సత్యము, మోతే బాబాయ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన బలోపేతానికి కృషి చేయాలి.. రాష్ట్ర అధ్యక్షులు మ నోహర్..

తంగళ్ళపల్లి ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం పద్మ నగర్ లోని శ్రీ రామ చిలుక బ్యాంకెట్ హాల్ లో కేటీఆర్ సేన సమావేశం మండల అధ్యక్షుడు నందగిరి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేసేది ప్రజా పాలన కాదు ప్రజలను ముంచే పాలన అని ఎద్దేవ చేశారు.కెసిఆర్ నాయకత్వంలో దేశంలోనే అగ్రగామిగా ఉన్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలనలో కుక్కలు చింపిన విస్తారాకుగా చేశారన్నారు.ముఖ్యమంత్రి స్థాయి లో ఉండి దివాలాకోరు మాటలతో తెలంగాణ రాష్ట్ర స్థాయిని దిగజారేలా మాట్లాడే విధానం సరికాదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పైన యుద్ధం చేస్తామన్నారు అలాగే కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కేటీఆర్ సేన ను బలోపేతం చేస్తామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం కేటీఆర్ సేన మండల ఉపాధ్యక్షులు గా మామిడాల విజయ్,రేగుల రాజు,ప్రధాన కార్యదర్శి గా తౌటి శివ కృష్ణ,మండల ఇంచార్జ్ గా మామిడాల ఉమా శంకర్,ప్రచార కార్యదర్శి గా గడ్డం అజయ్, సోషల్ మీడియా అధ్యక్షులు పిట్ల విష్ణు బాబు లను రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ నియమించి నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజభీంకార్ రాజన్న, ఫ్యాక్స్ ఛైర్మన్ లు బండి దేవదాసు,కోడూరి భాస్కర్, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ ఎంపీపీ పడిగెల మానసరాజు,సిరిసిల్లా ప్యాక్స్ వైస్ ఛైర్మన్ ఎగుమామిడి రమణా రెడ్డి,పూసపెల్లి సరస్వతి,మోర నిర్మల,మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకారపు రవీందర్,తెలంగాణ మండల జాగృతి అధ్యక్షులు కందుకూరి రామా గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు బండి జగన్,కేటీఆర్ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## యువతీ వివాహానికి టేకు మంచాల వితరణ

ఇల్లంతకుంట,ప్రభాతవా



మండలంలోని వల్లంపట్ల గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన బిజుగు లక్ష్మణ్ విజయ కూతురు శ్రద్ధతిరుపతి రావు వివాహానికి బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి శనివారం టేకు మంచాలు అందించారు. దాదాపు10వేల రూపాయల విలువ చేసే మంచాలు అందించారు.ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ సహాయ కారిగా ముందుంటానని తెలిపారు.ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా బావిస్తున్నట్లు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కర్లఅరుణ్, గజ్జలశ్రీనివాస్, కర్ల తిరుపతి,మందాల నరేందర్,జంగిటిబాబు, కుక్కలశ్రావణ్, లకపాక శ్రీకాంత్, కర్లవెంకటేష్, గుడెల్లి అజయ్, బొంగొని శ్రీనివాసు, రమేష్, పద్మ పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదు

ఇల్లంతకుంట,ప్రభాతవా

ఉచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బొర్ర స్వామి (45)గ్రామ వాట్సాప్ గ్రూపులో ప్రజలను రెచ్చగొట్టడమే కాకుండా శాంతి భద్రతల సమస్య సృష్టించారనే నేపముతో శనివారం కేసు నమోదు చేశామన్నారు.మండల కేంద్రానికి చెందిన నాగ సముద్రాల బాలకృష్ణ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. స్వామి వద్ద నుండి మొబైల్ ఫోన్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియా లో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేసిన మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించడానికి పాల్పడితే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా పి.వి. రావు జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త

:పివి రావు 73వ జయంతి వేడుకలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. షెడ్యూల్డు కులాల వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు ను స్థాపించి మహోద్యమాన్ని నిర్మించి ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అని సుప్రీం కోర్టులో కేసు వేసి కొట్టి వేయించిన ధీరుడు పివి రావు అని కొనియాడారు. పివి రావు ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సామాజికవేత్త అరెటి బాల్ రాజు, జిల్లా కో కన్వీనర్ మల్యాల రాజేశ్వర్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏగదండి స్వామి, నర్మాల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు, జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, మండల అధ్యక్షులు లక్కంబాబు, నాయకులు దోసల మధు, దోసల శంకర్, నాందేడ్ అనిల్ కుమార్, తుమ్మల మల్లయ్య, నాందేడ్ మనోజ్ కుమార్, కదారి రాజు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలి

,వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని శాంతి నగర్ గ్రామంలో ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో భాగంగా ఆపరేషన్ సింధూర్ లో జమ్మూ కాశ్మీర్ పాకిస్తాన్ సరిహద్దు జరిగిన యుద్ధంలో వీర మరణం పొందిన భారత ఆర్మీ జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది మరణించిన ఆర్మీ జవాన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరు ప్రభుత్వానికి మన దేశ సైనికులకు ఈ యుద్ధ సమయంలో అండగా ఉండాలని దేశ సరిహద్దులో మన సైనికులు నిద్రాహారాలు మని అలుపెరుగని పోరాట పటిమతో శత్రువులు మనదేశంలోకి రాకుండా కాపలా కాస్తుండాటంతో దేశ ప్రజలందరు ఎలాంటి భయం లేకుండా నిద్రిస్తున్నారని అన్నారు ప్రస్తుత యుద్ధ వాతావరణ పరిస్థితుల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీకి, ఆర్మీ జవాన్ లకు అండగా ఉండాలని అన్నారు ఇట్టి ర్యాలీలో భూక్య రాంరెడ్డి,బానోత్ రాజు నాయక్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ కల్పన,బానోత్ సేవ్యనాయక్,మాజీ ఎంపిటిసి బానోత్ పద్మ సేవ్యనాయక్, బానోత్ విట్టల్ నాయక్,మాలోత్ లక్ష్మతి నాయక్, బానోత్ తిరుపతి, పిట్ల నాగరాజ్,ప్రకాష్ నాయక్,రవి నాయక్, శ్రీను నాయక్ గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దేశ సరిహద్దులో పాకిస్తాన్ తో జరిగి కాల్పుల్లో మరణించిన ఆర్మీ జవాన్ కు ఘన నివాళులు అర్పిస్తూ జోహార్లు తెలియజేశారు

# సిరిసిల్ల వార్త



## గ్రామంలో రోడ్డుపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని గర్జనపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో ఇటీవల నూతనంగా సీసీ రోడ్డు వేశారు. కానీ దానికి డివైడర్ లేదు కనీసం స్పీడ్ బ్రేకర్స్ కూడా ఏర్పాటు చేయలేదు. ఆ రోడ్డుకు ఇరువైపుల ఇండ్లు ఉండడం నిత్యం ఈ రోడ్డు రద్దీగా ఉండటం మూలంగా వచ్చి పోయే వాహనాలు వేగంగా వెళ్తున్నాయి. పరిమితి కి మించి వాహనాలు వేగంగా వెళ్ళడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి అనునిత్యం చిన్నపిల్లలు రోడ్డుపైకి అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ముందు జాగ్రత్తగా స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అలాగే ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని సంబంధిత కాంట్రాక్టర్ తో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించాలని గ్రామస్తులు, కాలనీ వాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్, రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి దావ పోచయ్య, బీఎస్పీ సిరిసిల్ల నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, గజ్జెల భూమయ్య, గజ్జెల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్పిన్ కార్మికుల కూలి పెంపు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యజమానులు

**పట్టించుకోని చేనేత జౌళి శాఖ అధికారులుసిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రభుత్వ చీరలకు సంబంధించి వార్పిన్ కార్మికులకు పని భారానికి తగ్గట్టుగా కూలీ పెంచి నిర్ణయించాలనే డిమాండ్ తో చేస్తున్న సమ్మె శనివారం 6 వ. రోజుకు చేరుకుంది . ప్రభుత్వ చీరలకు సంబంధించి వార్పిన్ కార్మికులకు పెరిగిన పని భారానికి అనుగుణంగా యజమానులు కూలి పెంచే విధంగా ప్రభుత్వం , అధికారులు చర్యలు తీసుకోవాలని బి.వై. నగర్ లోని సిఐటియు కార్యాలయం సమ్మె శిబిరం నుండి కార్మికులందరూ బైక్ ర్యాలీ ద్వారా సిరిసిల్ల పాత బస్టాండులోని నేతన్న చౌక్ వద్దకు చేరుకొని సిఐటియు ఆధ్వర్యంలో నేతన్న విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ , వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ చీరలకు మీటర్ వస్త్రానికి 2/ రూపాయలు అదనంగా ధర పెంచినా కూడా యజమానులు కార్మికులకు నష్టం జరిగే విధంగా కష్టానికి తగిన కూలి పెంచి నిర్ణయించకుండా కార్మికుల పొట్టలుకొట్టే విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులతోని వెంటనే చర్చలు జరిపించి వార్పిన్ , కార్మికులకు పనికి తగిన విధంగా కూలి నిర్ణయించి సమ్మె విరమింప చేయాలని లేకుంటే డిమాండ్ నెరవేరే వరకు సమ్మెను కొనసాగిస్తామని ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు వార్పిన్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఉడుత రవి , యూనియన్ నాయకులు మచ్చ వేణు , బూట్ల వెంకటేశ్వర్లు , ఐరేని ప్రవీణ్ , సామల నర్సయ్య , శ్రీకాంత్ , రమేష్ , మధు , శంకర్ , సదానందం , దేవయ్య , రవి, శ్రీనివాస్ , రాజు , శేఖర్ , సతీష్ , నర్సయ్య , తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దు

**-లారీల సరఫరా ఆలస్యం వల్ల ధాన్యం తడిస్తే లారీల కాంట్రాక్టర్ దే బాధ్యత**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

కోనరావుపేట, ప్రభాతవార్త:



కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే రైతుల ధాన్యంలో రైస్ మిల్లర్లుఎలాంటి కోతలు విధించవద్దని , లారీల కొరత వల్ల అకాల వర్షాలకు దాన్యం తడిస్తే లారీల కాంట్రాక్టర్ దే బాధ్యత అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. కోనరావుపేట మండలం లోని బావుసాయిపేట, గోవింద రావుపేట తండా, వట్టిమల్ల, గొల్లపల్లి, నిమ్మపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి. ధాన్యం కొనుగోళ్ళ తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉంది అని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లారీ కాంట్రాక్టర్లు ప్రతి సెంటర్‌కు లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు అకాల వర్షాలకు తడవకుండా రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. సకాలంలో లారీల సరఫరా చేయకుండా జాప్యం వలన అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే వారికి సంబంధిత లారీల కాంట్రాక్టర్ కు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని లేనియెడల వారిపై ఎస్మ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దుకొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత లేదని స్పష్టం చేశారు. వాహనాల గురించి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఏపీఎం లు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షి ంచాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని అన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ శేషాద్రి, ఐకేపీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ నిధికి ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి

చొప్పదండి, ప్రభాతవార్త:



రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునందుకొని తాను సైతం దేశ రక్షణ నిధికి ఒక నెల వేతనాన్ని అందజేసి గొప్ప మనసును చాటు కున్నారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సరిహద్దులో పాకిస్తాన్ ముష్కరులను తరిమి కొడుతున్న భారత ఆర్మీ వీరులకు తాను సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను భారతీయుడను నేను భారత సైన్యానికి మద్దతుగా నిలబడతానని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి భారతీయుడు ఇండియన్ ఆర్మీకి మద్దతుగా నిలబడవలసిన సమయం వచ్చిందన్నారు. సరిహద్దులో పాకిస్తాన్ ముష్క రులను తరిమి కొడుతున్న భారత ఆర్మీ వీరులకు తాను సెల్యూట్ చేస్తున్నానని పేర్కొ న్నారు. దేశ ప్రజలు గర్వించే విజయాలను అందిస్తున్న భారత సైన్యానికి పూర్తి సంఘీభావం తెలుపుతూ, తమ కర్తవ్యం గా దేశ రక్షణ నిధికి ప్రజా ప్రతినిధులు ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజే యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు విరాళం అందజేసినట్లు తెలిపారు. పహాల్గంలో అమాయక ప్రజల ఉసురు తీసి విర్రవీగుతున్న ఉగ్రముకులు, వారిని భారతదేశం పైకి ఉసిగలిపిన పాకిస్తాన్ కు ఆపరేషన్ సింధూర్ పేరుతో ఇండియన్ ఆర్మీ దిమ్మ తిరిగే షాక్ ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇండియన్ ఆర్మీకి భారతదేశ పౌరులు మద్దతుగా నిలబడే సమయం వచ్చిందన్నారు. దేశ సరిహద్దుల్లో వీరోచితంగా పోరాడుతున్న భారత వీర జవాన్లకు సంఘీభావం తెలియజేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమకు తోచిన విధంగా దేశ రక్షణ నిధికి విరాళం అందజేయాలని సూచించారు.

# అమర జవాన్లకు భారత్ సురక్ష సమితి నాయకులు నివాళులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ సి ఎస్ రాజు ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా వీరమరణం పొందిన భారత సైనికులకు చిత్రపటాలకు కొవ్వత్తులతో నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ భారత్ సైనికులు మరణించడం బాధకరమని అని అన్నారు. భారత్‌పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో వీర మరణం పొందిన సచిన్‌యాదవ్, మురళీనాయక్‌కు భారత్ సురక్ష తరపున ఘనంగా నివాళి అర్పించము. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న పాకిస్థాన్‌కు మన సైన్యం ధీటైన సమాధానం చెప్పాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశమంతా ఒక్కటై భారత సైనికులకు బాసటగా నిలబడుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎ సి ఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, అక్కినపెల్లి కాశీనాథం, బొయినీ పద్మాకర్, వేముల పోచమల్లు, మ్యానా సుధాకర్, నారెందుల శ్రీనివాస్, గంద్ర ప్రవీణ్ రావు, చంద సుగుణకర్ రావు, బండి సత్యనారాయన, రాజేందర్, ఎడమల వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రావు, రాజేశ్వర్ రావు, వేముల దేవర్నజ, కొత్తకొండ బాలన్న, కొంద్రు శ్రీనివాస్, ఆర్ ఎస్ ఎస్ వీరన్న, రామచంద్రం , గంగాధర్ , సంపత్ రావు, బొంధుకురీ శ్రీనివాస్, చంద్రశేఖర్, తునికి అంజన్న, పెండం గంగాధర్, మాజీ సర్పంచ్ కరుణాకర్, వి హెచ్ పి జిల్లా కోశాధికారి మమిడల రాములు, చీటీ శేఖర్ రావు, చెన్న రత్నాకర్, అంజన్న, పరందం, విఠల్, గదసు భుమన్న , రాపర్తి రవి, గంగాధర్, బిట్టు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత స్థానం

**-విలువలతో కూడిన విద్యతోనే గుర్తింపు**

**-మున్సిపల్ కమిషనర్ స్పందన**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యతోనే ఉన్నత స్థానం పొందుతారని, విలువలతో కూడిన విద్యతోనే సమాజం లో గుర్తింపు వస్తుందని మున్సిపల్ కమిషనర్ స్పందన అన్నారు. వేసవి సెలవుల్లో బాల బాలికల కోసం మాధవ సేవా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 1 నుండి 10 వరకు గీత విద్యాలయం ఆవరణలో నిర్వహించిన సంస్కార సాధన శిబిరం ముగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో ఉన్న గొప్పతనమే సంస్కారమని అన్నారు. నేటి విద్యావిధానం లో కేవలం ర్యాంకుల వెంట పడి పిల్లలకు సంస్కారం అందించడం లో విఫలం అవడం వల్లే సమాజం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుం దన్నారు. ఈ నేపథ్యంలో మాధవ సేవా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి సెలవులను సద్వినియోగ పరిచేవిధంగా సంస్కార సాధన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. పది రోజులపాటు విద్యార్థులు నేర్చుకున్న శారీరక, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఎస్ ఎస్ జిల్లా సంఘ్ ఛాలక్ డా. అకుతోట శ్రీనివాసరెడ్డి, నగర సంఘ్ చాలక్ జిడిగె పురుషోత్తం, డా. చింత రమేష్, అశోక్ రావు, మహిపాల్ రెడ్డి, చంద్ర శేఖర్, శివ కుమార్, సంతోష్, రమేష్, రాజు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అధికారి విధి నిర్వహణకు అందుబాటులో ఉండాలి

**సింగరేణి ఆర్జీ 2 అఫిషియేటింగ్ జీఎం ఎం.రాముడు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



దేశంలో కొనసాగుతున్న పరిస్థితుల నేప్యంలో పౌర రక్షణ డ్రిల్, తెలంగాణ ప్రభుత్వం, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన సూచనల మేరకు ప్రతి అధికారి విధి నిర్వహణకు అందుబాటులో ఉండాలని సింగరేణి ఆర్జీ 2 అఫిషియేటింగ్ జిఎం ఎం.రాముడు సూచించారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా ముఖ్య అధికారులతో శనివారం ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. సెలవులలో ఉన్న అధికారులు రద్దు చేసుకొని విధులకు హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావ్, ఎజియం వర్క్ షాప్ ఎర్రన్న, ఓసిపి 3 ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్, ఏజెంట్ వకీల్ పల్లి ఎ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, ప్రాజెక్టు ఇంజనీర్ రాజాజీ, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథ్, ఎస్ఇ హరి ప్రసాద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఐటి ప్రోగ్రామర్ అశ్వని తదితరులున్నారు.

# సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దు

**సీఐ ప్రకాష్ గౌడ్**

చొప్పదండి ప్రభాతవార్త:

సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను ఎవరు నమ్మవద్దని చొప్పదండి సీఐ ప్రకాష్ గౌడ్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పోలీస్ స్టేషన్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారతదేశం పాకిస్తాన్ మధ్య జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల సందర్భంగా అత్యవసరంగా సమావేశాన్ని నిర్వహించి అన్ని మతాల వారికి అవగాహన పరిచి మాట్లాడారు ఎటువంటి ఆవాంఛనియా సంఘటనలు జరగకుండా అన్ని మతాలవారు సోదరభావంతో, మతాలకుఅతీథంగా నడుచుకోవాలని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మొద్దని, ఒకరిపై ఒకరు రెచ్చగొట్టే ప్రసంగాలు, సోషల్ మీడియా పోస్టులు చేసుకోవద్దని, మతాల నుడుద్దేశించి కించపరిచే విధంగా ఎవరు కూడా వ్యవహ రిం చకుడదని



తెలిపారు ఈ కార్యక్రమములో చొప్పదండి , ఎస్ఐలు మామిడాల సురేందర్, మనీషా, పలువురు సభ్యులుపోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మన్నెంపల్లి చిరుతల కళాకారుల ప్రపంచ రికార్డు

## -వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గ్రామ కీర్తి -కళాకారులను సత్కరించిన మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**





తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన 15 మంది చిరుతల కళాకారులు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ప్రదర్శనలో పాల్గొని గ్రామ కీర్తిని చాటారు. గురువారం జరిగిన ఈ ప్రదర్శనలో రాష్ట్రవ్యాప్తంగా 600 మంది కళాకారులు పాల్గొనగా, మన్నెంపల్లి కళాకారులు తమ ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించారు. కళాకారులకు అనిల్ గౌడ్ సాయం మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, కళాకారులకు కావాల్సిన కళాత్మక వస్త్రాలను సొంత ఖర్చులతో అందించారు. శనివారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కళాకారులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ప్రాచీన కళల సంరక్షణ, కళాకారుల గుర్తింపు కోసం తనవంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు.శ్రీ చెన్నకేశవ కళాకారుల సంఘం నేతృత్వం..శ్రీ చెన్నకేశవ కళాకారుల సంఘం అధ్యక్షుడు నాంపల్లి శంకరయ్య, పంతులు రావుల మల్లేశం ఆధ్వర్యంలో 15 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సాఫల్యం గ్రామానికి గర్వకారణమని అలాగే మమ్మల్ని ప్రోత్సహించిన మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్‌కి మా కళాకారుల తరఫున కృతజ్ఞతలు శంకరయ్య,మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ కళాకారుల ప్రతిభను ప్రపంచ స్థాయిలో చాటింది. ఈ కార్యక్రంలో కళాకారులు దుర్గం జంపయ్య, పార్నంది రాజయ్య, కెమెరా కనకయ్య, నాంపల్లి తిరుపతి, పార్నంది మల్లేష్, కెమెరా రాజకుమార్ , సుధగోని తిరుపతి, గట్టుగారి లక్ష్మయ్య, కోయడ తిరుపతి, బినపెల్లి బాలయ్య, తాళ్ళపెల్లి ఎల్లయ్య, తాళ్ళపెల్లి భూమయ్య, కెమెరా చంద్రయ్య, కెమెరా రాజవీరు, గ్రామస్థులు అశోధ అంజయ్య, నార్ల అశోక్, కోయడ రాములు, గుర్రం జగదీష్, కొలిపాక రాజమొగిలి, సుధగోని శ్రవణ్ కుమార్, నాంపల్లి చంద్రమొగిలి, బిల్లా గోపినాథ్, నాంపల్లి జగన్, కొలిపాక శశికాంత్, కొలిపాక కుమార్, కెమెరా అనీల్ తదితరులు పాల్గొన్నారు

# అల్ఫోర్స్‌లో ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతులు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**




కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ, అల్ఫోర్స్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు సమాజంలో అగ్రగామిగా ఉండటమే కాకుండా అవకాశాలను సద్వినియోగం చేసుకొని పైచేయి సాధించాలని తెలిపారు. ఈ క్రమంలో గణితం, సైన్స్ శాస్త్రంలో పట్టు సాధించి అనేక కొత్త విషయాలను రూపొందించి విజయాలను మెరుగు పరచుకొని అవకాశాలను అందిపుచ్చు కోవాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందించడం చాలా శుభ పరిణామని తెలిపారు. ముఖ్యంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి విద్యార్థుల సౌకర్యార్థమై అనేక కార్యక్రమాలను నిర్వహించడం సమాజానికి దిక్సూచి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థమై కరీంనగర్ జిల్లా కలెక్టర్ పిలువు మేరకు అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యను అందించడమే లక్ష్యంగా గత రెండు నెలల పైగా విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. శనివారం వారికి పరీక్ష నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదిలో వంద శాతం ఫలితాల సాధింపులో పీఆర్టీయూ సత్కారం

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**

శనివారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో పీఆర్టీయూ, టీఎస్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 202425 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు అలాగే 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం తరఫున సన్మాన కార్య క్రమం చేపట్టడం జరిగింది. ఇందులో గౌరవ ఎమ్మెల్సీ పింగళి శ్రీ పాల్ రెడ్డి ,రాష్ట్ర శాఖ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్ణాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దుబ్బాక బాల్ రెడ్డి, మల్లీనాథ శాస్త్రి, శ్రీ మండల విద్యాధికారిని పావని, శోభారాణి, విజయలక్ష్మి జయప్రద, హర్జిత్ కౌర్, లక్ష్మణరావు, రాజయ్య, దామోదర్ చిగురుమామిడి మండలంలో 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. చిగురుమామిడి మండలంలో ఉన్న మొత్తం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాల 100శాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ప్రధానో పాధ్యాయులను అలాగే మోడల్ స్కూల్ విద్యా ర్థులు మండల టాపర్స్‌గా నిలిచినందుకు పాఠశాల ప్రిన్సిపాల్‌ని అభినందించడం జరిగింది.



## బంగారాన్ని అప్పగించిన చిగురుమామిడి పోలీసులు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన ఆడబోయిన అనూష అను మహిళ ఈ నెల 06 వ తేదీన చిగురుమామిడి యూనియన్ బ్యాంకుకు ఆటోలో వచ్చింది. ఆటో దిగే క్రమంలో తన వెంట తెచ్చుకున్న బ్యాగును అదే ఆటోలో మరిచిపోయానని వెంటనే చిగురుమామిడి పోలీస్ వారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. పోలీసులు ఆటో డ్రైవర్ని వెతికి పట్టి శనివారం రోజున బాధితురాలి బ్యాగులో ఉన్న 2.2 తులాల బంగారం చెవి కమ్మలు, రింగు, లాకెట్ బంగారు ఆభరణాలను తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్ చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు. ఇందులో చిగురుమామిడి ఎస్ఐలు జగదీశ్వర్, శ్రీనివాస్, గార్లు సకాలంలో స్పందించి బంగారు ఆభరణాలు ఉన్న నా బ్యాగు నాకు అందించిన పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపింది.



# కరీంనగర్ వార్త

## ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఓ

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా శనివారం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల పలు రికార్డులను, వ్యాక్సిజన్ భద్రపరిచే గదిని ల్యాబ్ రికార్డులను పరిశీలించి తనిఖీ చేశారు. డెలివరీస్ గూర్చి ఆరా తీశారు పలు సూచనలు ఇచ్చారు. వేసవి కాలంలో ప్రజలు ఏ విధంగా ఉండాలి తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి ప్రజలకు తెలపాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రవణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ అనిల్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, స్టాఫ్ నర్స్ రజిత స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## టీజీఆర్జెసి ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన డిఆర్ఓ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లాలోని పలు పాఠశాలల్లో ఏర్పాటుచేసిన కేంద్రాల్లో తెలంగాణ రాష్ట్ర గురుకుల జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్ష శనివారం జరిగింది. నగరంలోని వివేకానంద, విద్యానికేతన్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర గురుకుల జూనియర్ కళాశాలల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. ప్రవేశ పరీక్ష పై తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాలుగు తెలంగాణ రాష్ట్ర గురుకుల జూనియర్ కళాశాలలు ఉండగా 360 సీట్లు ఉన్నాయి. 8,400 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాశారు. డిఆర్ఓ వెంట అసిస్టెంట్ ఎగ్జామినేషన్ కమిషనర్ సంధ్య ఉన్నారు.

## అల్గునూర్‌లో పోలీస్ కవాతు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**

భారత్ పాకిస్థాన్ సరిహద్దులో జరుగుతున్న ఉద్రిక్తత దృష్ట్యా ప్రజలలో అభద్రతా భావం తొలగించడానికి, ప్రజలలో విశ్వాసం నింపడానికి తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం సదన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం అల్గునూర్, ఎల్ యం డి కాలనీలలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తుల కదలికలపై ఆరా తీశారువాహనాల తనిఖీ నిర్వహించి మరియు ప్రజలతో మమేకమై విపత్కర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఎల్ మ్ డి కాలనీ, చిగురుమామిడి, గన్నెరువరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# పలు ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు

### సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దు

### -- జిల్లా ఎస్పీ మహేష్ గితే ఐపిఎస్

బోయినిపల్లి, ప్రభాత వార్త:

భారతదేశ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లాలో నిఘా పెంచడం జరిగిందని, సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని జిల్లా ఎస్పీ మహేష్ గితే ఐపిఎస్ తెలిపారు. శనివారం



జిల్లాలోని మిడ్ మ్యానేర్ డ్యామ్ లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీమ్ తో తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బలగాలతో తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బస్టాండ్లు, దేవస్థాన ప్రాంతాల్లో, ప్రజలు ఎక్కువగా గుమికూడే, పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని, అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూప్ లలో ఫర్వార్డ్ చేయవద్దని, పోలీసులు, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలన్నారు.

# శనిగరం గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలి

### -- 33 కెవి లైన్ వేయడం ఆపి వేయాలి

### -- గ్రామస్తుల డిమాండ్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో ప్రస్తుతం 11 కెవి లైన్ ఉంది. ఇప్పుడు 33 కెవి లైన్ వేయడానికి పనులు ప్రారంభించారు. ఈ నిర్ణయం వల్ల గ్రామ ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు



ఆందోళన చెందుతూ గ్రామంలో 33 కెవి లైన్ వేయడాన్ని ఆపివేయాలని, గ్రామ చివరి నుండి వేయాలని కోరుతూ కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం సమర్పించారు. గతంలో 11 కెవి లైన్ వల్ల కరెంట్ షాక్ కు గురైన వారు, అవయవాలను కోల్పోయిన వారు ఉన్నారని, 33 కెవి లైన్ వల్ల కరెంట్ షాక్‌తో ప్రమాదం మరింత పెరుగుతుందని భయపడుతున్నామని, గ్రామ ప్రజల భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందని భయాందోళన చెందుతున్నారు. గ్రామ చివరి నుండి 33 కెవి లైన్ వేయించడం ద్వారా గ్రామ ప్రజల భద్రతను కాపాడవచ్చని వారు అంటున్నారు. సంబంధిత అధికారులు తగు ఆదేశాలు జారీ చేసి, గ్రామ ప్రజల భద్రతను నిర్ధారించాలని కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ ని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ పై అవగాహన

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం చెరువు వద్ద పనులు చేసిన ఉపాధి హామీ కూలీలకు శనివారం నాగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వడదెబ్బ పై ఆరోగ్య అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు, వ్యవసాయ కూలీలకు వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను



గురించి వివరించారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు, వివిధ రకాల పనులు చేసే కూలీలు, ప్రయాణికులు అందరూ రోజుకి 15 గ్లాసుల మంచి నీళ్ల త్రాగాలని, నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్ల, మజ్జిగ, నిమ్మ రసం ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం తెలికైనా తెల్లని కాటన్ దుస్తువులు ధరించాలని, ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం 5 గంటల తర్వాత ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలని, మాంసం, మందు, మత్తు పదార్తలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎండ వేడిమికి డీహైడ్రేషన్ కాకుండా ఉండడానికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓఆర్ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం తిరుమల, ఆశా కార్యకర్త సరిత, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో జరిగిన అవినీతిని సుమోటో స్వీకరించి కేసు నమోదు చేసి ఈడి చేత విచారణ జరిపించాలి

### -- సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన అవినీతిని సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసి ఈడి చేత సమగ్ర విచారణ జరిపించాలని జమ్మికుంట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో 2006 నుండి 2025 వరకు అయ్యప్ప దేవాలయం అభివృద్ధి కోసం అయ్యప్ప స్వాములు, భక్తులు కానుకలు గా ఇచ్చిన కోట్లాది రూపాయలను అయ్యప్ప దేవాలయంలో తామే అన్నట్టుగా వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు అయ్యప్ప దేవాలయానికి సంబంధించిన కోట్లాది రూపాయలను వివిధ రైస్ మిల్లులకు, కాటన్ మిల్లులకు కాన్వాసింగ్ లకు చెక్కుల రూపకంగా కోట్లాది రూపాయలను అన్యాక్రాంతం చేసినారని, అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్ని తానే అని వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు వారు వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు తొత్తులుగా మారి పవిత్రమైన దేవాలయాన్ని, దేవాలయానికి సంబంధించిన డబ్బును వారి స్వార్థ ప్రయోజనాల కోసం అయ్యప్ప దేవాలయంలోని భాగస్వాములకు అయ్యప్ప స్వాములకు భక్తులకు తెలియజేయకుండానే వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు డబ్బుతో పాటు దేవాలయానికి సంబంధించిన భూముల పైన ఈడి చేత సమగ్ర విచారణ జరిపించి వివిధ రైస్ మిల్లులకు, కాటన్ మిల్లులకు కాన్వాసింగ్ లకు వ్యాపారులకు లావాదేవీల ద్వారా జరిపిన డబ్బును తిరిగి అయ్యప్ప దేవాలయానికి సంబంధించిన డబ్బును భూములను తెలంగాణ ప్రభుత్వం దేవాదాయశాఖ ఆధీనంలోకి తీసుకోవాలని కోరారు. లేని యెడల జమ్మికుంట



పట్టణ ప్రజలను తో పాటు అయ్యప్ప భక్తులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ హెచ్చరించారు.

# ఈ నెల 12న శివాలయంలో భారత సైనికులకు మద్దతుగా విశేష అభిషేకం, కోటి జపం, మహా మృత్యుంజయ జపం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

భారత సైనికులకు మద్దతుగా వారి క్షేమం కొరకు ఈనెల 12న సోమవారం జమ్మికుంట పట్టణంలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం(బొమ్మల గుడి)శివాలయంలో ఉదయం 9 గంటలకు అన్నపూర్ణ సేవా సమితి వారు, భక్తుల ఆధ్వర్యంలో 108 లీటర్ల పాలతో, 108 కొబ్బరికాయలతో విశేష అభిషేకం, కోటి జపము, మహా మృత్యుంజయ జపము ప్రారంభం అవుతుందని అన్నపూర్ణ సేవా సమితి వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# హుజూరాబాద్ వార్త



# జవానులకు మద్దతుగా క్రీడాకారులు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

పాకిస్తాన్ ఉగ్రవాదులపై దాడులు చేస్తూ మన దేశాన్ని కాపాడుతున్న జవానులకు మద్దతుగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శనివారం రాత్రి హుజూరాబాద్ పట్టణంలో హాకీ క్రీడాకారులు భారీ ర్యాలీ జరిపారు. హాకీ క్రీడాకారులు హైస్కూల్ గ్రౌండ్ నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు వచ్చి మానవహారంగా నిలబడి జవానులకు మద్దతుగా నినాదాలు చేశారు.




ఉగ్రవాదాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, తిరుపతి, భూసారపు శంకర్, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, శ్రీధర్, తాళ్లపల్లి రమేష్, హరి ప్రసాద్, పిఈటి రవి కుమార్, సాయి కృష్ణ, విక్రమ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివిధ దళాలకు మద్దతుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ఆపరేషన్ సింధూర్ లో పోరాడుతున్న మన దేశంలోని త్రివిధ దళాలలకు మద్దతుగా భగవదనుగ్రహం కోసం శనివారం హుజూరాబాద్ పట్టణంలోని శ్రీ హనుమాన్ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అవధానుల భాస్కర శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు, సింధూర ఆకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కేవలం యుద్ధం కాదని, ఇది ధర్మం కోసం, దేశ గౌరవం కోసం పోరాటం అని, మన ఐక్యత, మన దేశభక్తి ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. పాకిస్తాన్‌కు భారత దేశం ఏంటో స్పష్టంగా



చెప్పే సమయం వచ్చేసిందని, భారత్ ఏకమైతే ఎంత శక్తివంతమైందో చూపే సమయం ఇదని, అందుకే మన సైనికులకు శ్రీ హనుమాన్ స్వామి వారి పరిపూర్ణమైన అనుగ్రహం కలిగి, మరింత శక్తి అనే యుక్తులను వారికి ప్రసాదించి ఉగ్రమూకలను తుదముట్టించి, భారత దేశం విజయ పతాకనికి దూసుకెళ్లాలని భగవంతుడిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలిపాక శంకర్, ఈవో ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, హనుమాన్ దీక్ష పరులు భక్తులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటి పై పోలీసుల దాడి హేయమైన చర్య అని ఆరోపిస్తూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణంలో నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు నిరసన ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజం మూల స్తంభం లాంటిదని, ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా ఏపి పోలీసులు సాక్షి ఎడిటర్ ఇంటి పై దాడి చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాత్రికేయులపై దాడులు మానుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘ జిల్లా నాయకులు నంబి భరణి కుమార్, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్, చిరుకమారి సత్యరాజ్, శ్రీనివాస్, చందు, రమేష్, శ్రీధర్, రాజలింగం, ఎం. కిరణ్, సాగర్, అజీమ్, సాయిలు, ఫహీం, రాజు, రజనీకాంత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గోదావరిఖని ఎసిపి మడత రమేష్**

**బాంబ్ స్క్వాడ్ బృందాల తనిఖీలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో
(గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ సూచించారు. భారత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ పర్యవేక్షణలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్, మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి, సింగరేణి ఆసుపత్రి, జిఎం ఆఫీస్, కోర్ట్ పరిసరాలు, ఎక్కువ జన సంచారంతో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబ్ డిస్పోజల్ టీమ్, డాగ్స్ స్క్వాడ్ బృందాలతో లగేజ, పార్సిల్స్‌ను, బ్యాగ్‌లను శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్, బాంబు స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, సందేహాస్పదంగా ఉన్న వాహనాలు కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉన్నామని ఎసిపి తెలిపారు. ఈ తనిఖీలలో వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు భూమేష్, రమేష్, శ్రీనివాసులు, కోటేశ్వర్, బాంబు స్వాడ్, డాగ్ స్వాడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ

**ప్రధాన చౌరస్తాలో భారీ జాతీయ జెండాతో ప్రదర్శన**

గోదావరిఖని, ప్రభాతవార్త:




ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదాన్ని అణిచేందకు పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా శనివారం రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో శనివారం సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం టి జంక్షన్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా అతిపెద్ద జాతీయ పతాకంతో ప్రదర్శన నిర్వహించారు. పాక్ పాలకులు, ఉగ్రవాదులు ఎవరైనా సరే భారతదేశ సార్వభౌమత్వంపై దాడి చేయాలనే చూస్తే సహించేది లేదని ప్రముఖ న్యాయవాది, రామగుండం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ చెరుకు బుచ్చి రెడ్డి, కోశాధికారి తూముల అశోక్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, పాత్రికేయులు జీవన్ బాబు నిట్టూరి, కల్చరల్ సెక్రెటరీ చందుపట్ల తిరుపతి రెడ్డి, చింతల రాజి రెడ్డి, చందుపట్ల మల్లారెడ్డి, మారుపాక రాజేంద్ర కుమార్, బంక రామస్వామి, కొమురవెల్లి సుధాకర్, బండారి ఓదెలు, న్యాయవాది భాగవతుల శాంతన్ కుమార్, బయ్యగోని శ్రీనివాస్, నలుమాసు సత్యనారాయణ, కొత్త శ్రీనివాస్ రెడ్డి, పోలాడి శ్రీనివాస రావు, చింతకింది కృష్ణ, తూముల సంతోష్ రావు, పసుల రాము, నరేడ్ల సదయ్య, రుద్రబట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అధికారి విధి నిర్వహణకు అందుబాటులో ఉండాలి

**సింగరేణి ఆర్జీ 2 అఫిషియేటింగ్ జిఎం ఎం.రాముడు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



దేశంలో కొనసాగుతున్న పరిస్థితుల నేప్యంలో పౌర రక్షణ డ్రిల్, తెలంగాణ ప్రభుత్వం, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన సూచనల మేరకు ప్రతి అధికారి విధి నిర్వహణకు అందుబాటులో ఉండాలని సింగరేణి ఆర్జీ 2 అఫిషియేటింగ్ జిఎం ఎం.రాముడు సూచించారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా ముఖ్య అధికారులతో శనివారం ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. సెలవులలో ఉన్న అధికారులు రద్దు చేసుకొని విధులకు హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావ్, ఎజియం వర్క్ షాప్ ఎర్రన్న, ఓసిపి 3 ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్, ఏజెంట్ వకీల్ పల్లి ఎ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, ప్రాజెక్టు ఇంజనీర్ రాజాజీ, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఎస్ఐ పర్చేజ్ పండరీనాథ్, ఎస్ఐ హరి ప్రసాద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఐటి ప్రోగ్రామర్ అశ్వని తదితరులున్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి పిలుపునిచ్చారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని అడ్డాలపై సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశాన్ని కార్పొరేట్, పెట్టుబడి దారులకు దోచిపెట్టడానికి ప్రధాని మోడీ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి మోడీ సన్నిహితులకు అనుకూలంగా మార్చడం జరిగిందని అన్నారు. ఇవి అమలు జరిగితే కార్మికులు యజమానులకు బానిసలుగా బ్రతకాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే కార్మికులకు కనీస వేతనాలు లేవని, ఉన్న చట్టాలు అమలు చేయడం లేదని, రేపు ఈ 4 లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే ఈ రోజుల్లో కార్మికుల బతుకులు రోడ్డుపాలవుతాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కనీస వేతనం 26 వేలు లేకుంటే ఒక కుటుంబం బ్రతికే పరిస్థితి లేదన్నారు. అందుకే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని, కోలిండియా వేతనాలు ఇవ్వాలని, దాంతోపాటు సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న తదితర సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి మేదరి సారయ్య, ఆర్జీ 1 కార్యదర్శి సిహెచ్.ఉపేందర్, నాయకులు వినోద, శాంత, రాజేశ్వరి, వసంత, కాళీ, ప్రసాద్, గోవింద్, దీన, అంజి, కృష్ణవేణి, జ్యోతి, స్వరూప, శాంతి, రమణ, ఆనంద్ తదితరులున్నారు.

## నిరుపేద యువతి వివాహానికి సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 30వ డివిజన్‌లో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన పైడి రాజయ్య మధునమ్మ దంపతుల కుమార్తె వివాహానికి ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు బూడిద హర్ష పెళ్లి చీర, ఆర్థిక సహాయన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మీసా వికాస్, శ్రీలత, శ్రావంతి, స్వరూప తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి

**హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి చంద్రకుమార్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి చంద్రకుమార్ అన్నారు.పెద్దపెల్లి జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా లోని విశ్వబ్రాహ్మణ స్వర్ణకార కుటుంబాల విద్యార్థులు పది, ఇంటర్మీడియట్ లో తమ యొక్క ప్రతిభను చాటి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను రిటైర్డ్ న్యాయమూర్తి, సినీ నటులు సంపూర్ణేష్ బాబు బలగం రాజయ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి చంద్రకుమార్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆదర్శంగా తీసుకొని కష్టపడి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తేనే వారిలో ధైర్యం ఏర్పడి నిలబడతారని, ఎక్కడ ఎలాంటి పరిస్థితులు ఎదురైన నిజాయితీతో ధైర్యంతో ఉంటూ ఒకరికి సహకారం అందించాలని, ప్రతిఫలం ఆశించకుండా పనిచేయాలని సూచించారు. ఓటమిని పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జీవితంలో కృంగిపోవద్దని పట్టుదలతో ఏదైనా సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, శ్రీరామోజు రాజు, కనపర్తి భాస్కరాచారి, కందుకూరి పూర్ణాచారి, పోలాస సత్య నారాయణ, కాసర్ల రాజమోళి, కందుకూరి ఈశ్వరా చారి, పోలాస ప్రదీప్ కుమార్, వేణు, బెజ్జంకి రవి, చందు తదితరులు పాల్గొన్నారు.

## పివి రావు ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



స్వర్గీయ పివి రావు ఆశయాలను ముందుకు తీసుకుపోతూ మాల కుల బాంధవులను ఏకతాటిపైకి తీసుకువచ్చి హక్కుల కోసం ఉద్యమిద్దామని మాల సంఘం నాయకులు ముక్క సుదర్శన్, ఎరుకల లక్ష్మణరావు పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని మాల సంఘం కార్యాలయంలో శనివారం పివి రావు 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవి రావు చిత్ర పటానికి మాల సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పివి రావు మాల సంఘం ఏర్పాటు, మాలల హక్కుల కోసం అప్పటి ప్రభుత్వాలను ఎదిరించి పోరాడిన తీరును సంఘం నాయకులు నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ పివి రావు తన జీవితాన్ని మాలల హక్కుల కోసం, మాల సంఘాన్ని ముందుకు తీసుకువెళ్లడం కోసం త్యాగం చేశారని తెలిపారు. పాలకుల చేతుల్లో ఎన్నో ఎదురుదెబ్బలు తిని మాల సంఘం ప్రతిష్ఠతను కాపాడిన గొప్ప వ్యక్తని కొనియాడారు. మాల సంఘం నాయకులంతా ఐక్యతగా ఉండి మన హక్కుల సాధన కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు, పట్టణ అధ్యక్షులు సోగాల వెంకటి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్, ప్రధాన కార్యదర్శి మర్రి ఐలయ్య, కోశాధికారి ఎరుకల లింగమూర్తి, నాయకులు ఈద రాంచందర్, పులి మోహన్, మదాసు రామ్మూర్తి, గడ్డం నారాయణ, కడమండ శ్రీహరి, పిట్టల వెంకటి, బొమ్మక రాయలింగు, ఆరె దేవకర్ణ, నంది నాగేశ్వర రావు, నూకల మొండి, దాసరి కిష్టయ్య, నంది నరేష్, దాసరి రమేష్, రామస్వామి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నేడే నరసింహా స్వామి జయంతి

**-బీర్ పూర్ లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి ఆదాయమే లేదా..?**
**-నరసింహ స్వామి మీ జయంతికి దాతలే దిక్కు..?**
**-జాతరకు వచ్చిన ఆదాయం అంతా ఏమైంది..?**
**-ఆలయ ఆదాయ ఖర్చుల వివరాలు సామాన్య జనానికి తెలియపరచాలి...**
**-బీర్పూర్ మండల ప్రజలు భక్తులు**

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో అతి పెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం. నిత్యం వందలాది మంది భక్తులతో కిటకిటలాడే పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం. నరసింహ స్వామి వారి క్షేత్రానికి నిత్యం వేలాది మంది భక్తులు దర్శనం కోసం వస్తూ ఉంటారు. అటువంటి నరసింహస్వామి జయంతి ఉత్సవానికి ఏర్పాట్లు చేయటంలో అధికారులు దాతలపై ఆధారపడటం చాలా విడ్డూరంగా కనిపిస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు.

## నేడే నరసింహా స్వామి జయంతి

ఈరోజు నరసింహ స్వామి జయంతి ఉత్సవం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్సవాలలో ప్రధానమైనవి స్వామివారి కళ్యాణం జాతర స్వామి వారి జయంతి ఉత్సవాలు.


## నరసింహ స్వామి జయంతి ఉత్సవాలకు దాతలే దిక్కు..?

ప్రశ్నిస్తున్న సామాన్య భక్తులు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో స్వామివారి జయంతి ఉత్సవాలు నిర్వహించడానికి భక్తుల ద్వారా దాతల ద్వారా నిధుల సేకరణకు వాట్సాప్ ఇతర గ్రూపులలో సహాయం ఆర్జిస్తున్న మెసేజ్ అన్ని గ్రూపులలో సర్కులేట్ అవ్వడంతో భక్తులు స్వామి వారి జాతరకు వచ్చిన ఆదాయం అంతా ఏమైంది ప్రతిసారి స్వామివారి దాతలపైన ఆధారపడటం ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. జాతరకు వచ్చిన ఆదాయం అంతా ఏమైంది..? శ్రీ బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి జాతరకు కొద్ది రోజుల క్రితం గతంలో కొంటె అత్యధికంగా ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. గతంలో కంటే ఈసారి అత్యధిక ఆదాయం వచ్చినప్పటికీ స్వామివారి ఏ ఉత్సవం నిర్వహించాలన్న ఆలయ అధికారులు దాతల పేరు చెప్పి డొనేషన్స్ ఆర్జించడం చాలా విడ్డూరంగా ఉందని భక్తులు పేర్కొంటున్నారు. భక్తులు డొనేషన్స్ ద్వారా సమర్పించిన ఆదాయం కాకుండా అంతా జాతరకు దాదాపుగా 22 లక్షల పైన ఆదాయం వచ్చినప్పటికీ ఆదాయం అంతా ఏమైందని ఆదాయంలో ఖర్చులు ఎంత చేశారని మిగులు ఆదాయం అని ఎంత అని ఎవరికి చెప్పారు అసలు మిగులు ఆదాయం ఉంటే స్వామివారి ఉత్సవాలకు ఎందుకు ఖర్చు చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు.

## ఏకాదశికి ఎండోమెంట్ చేసిన ఖర్చు ఎంత..?

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర ఉత్సవాలలో భాగంగా స్వామివారి జాతర కంటే ముందుగా ఏకాదశి ఉత్సవాలలో స్వామివారి అలంకరణకు పెద్ద మొత్తంలో డొనేషన్స్ ద్వారా దాతల నుండి సహాయ సహకారాలు స్వీకరించారు. మొత్తం డొనేషన్స్ ద్వారా వచ్చిన ఆదాయమే పెద్ద మొత్తంలో ఉంటుందని సామాన్యులు పేర్కొంటున్నారు. అసలు డొనేషన్స్ నుండి స్వామివారి కోసం ఖర్చు చేసిన ఆదాయం ఎంత మిగులు ఆదాయం ఎంత ఖర్చులు పోను మిగిలిన ఆదాయం దేనికోసం కేటాయించారు అనేది సామాన్య భక్తులకు తెలియడం లేదని వాపోతున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి అలంకరణ కోసం ఒక భక్తుడు పెద్ద మొత్తంలోదాతగా సహాయపడ్డాడు అతనితో పాటు చాలామంది దాతలు కూడా సహాయ సహకారాలు అందించారు సహకారమే దాదాపు పెద్ద మొత్తంలో ఉంటదని అలంకరణకు అంతంత మాత్రమే ఖర్చు చేశారని భక్తులు తెలుపుతున్నారు.





## లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఆదాయం ఎంత..?

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర ఉత్సవాలలో భాగంగా స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతర ఉత్సవాలలో భాగంగా స్వామివారి కళ్యాణం కోసం దాతలు ఎంత సహాయం అందించారు అసలు అందిన సహాయం ఎంత దేనికోసం ఖర్చు చేశారు అనే వివరాలు ఎవరికీ తెలియపరచడం లేదని భక్తులు వాపోతున్నారు. స్వామివారి కల్యాణంలో పెద్ద మొత్తంలో ఆదాయం వచ్చిందని స్వామివారి కళ్యాణార్థం వచ్చిన ఆదాయం వివరాలు సామాన్య భక్తులకు తెలియపరిచిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు తెలుపుతున్నారు.

## లక్ష్మీనరసింహస్వామి జాతర ఆదాయ వ్యాయా వివరాలు..

శ్రీ బీర్పూర్ లక్ష్మీ నరసింహస్వామి జాతర అంగరంగ వైభవంగా నిర్వహించగా జాతర మొత్తంగా స్వామి వారికి ఆదాయం దాదాపు 22 లక్షల పైన వచ్చిందని ఆలయ అధికారులు తెలియజేశారు. అందులో బియ్యం వేలం పాట ఇతర వేలంపాట ఆదాయం వివరాలు తెలపాల్సి ఉంది. మొత్తం ఆదాయం ఇంత పెద్ద మొత్తంలో వచ్చినప్పటికీ అసలు జాతర పూర్తి అయిన తర్వాత జాతరకు అయినా ఖర్చులు ఎంత మిగులు ఆదాయం ఎంత అనే వివరాలు ఇంతవరకు ఎవరికీ తెలియపరచలేదని ఎందుకు తెలపడం లేదని భక్తులు వాపోతున్నారు.

## అదాయ వ్యాయ రికార్డులు బీర్పూర్ దేవాలయం లో అందుబాటులో లేవు

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి సంబంధించిన అదాయ వ్యయ వివరాలను ఎండోమెంట్ అధికారులు వారిని అడగగా ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ రఘు తెలుపుతూ స్వామి వారి ఆదాయ వ్యాయ వివరాలు సంబంధించిన రికార్డులు ఏవి కూడా బీర్ పూర్ మండల దేవస్థానంలో అందుబాటులో లేవని అన్ని ఈవోకు సంబంధించి వేరే దేవస్థానం కార్యాలయంలో భద్రపరిచారని. ఈవో ద్వారా మాత్రమే తెలుసుకోవచ్చని వివరణ ఇవ్వడం జరిగింది. దీనిపైన మండల ఆలయ అటెండ్ అటెండర్ వెంకటేష్ ను ప్రశ్నించగా ఆలయానికి సంబంధించిన ఆలయ వ్యాయా వివరాలు అన్నీ కూడా ఈవో చూస్తారని ఏవి కూడా తనకు తెలియవు అని వివరంగా ఇవ్వడం జరిగింది.

## బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ బాధ్యతలు చూసే వారు ఎవరు

.బీర్పూర్ లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి సంబంధించి బాధ్యతలు చూసేవారు ఎవరని సామాన్య భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఆలయానికి సంబంధించి ఎండోమెంట్ ఆఫీసర్ జిల్లా పరిధిలో నాలుగు దేవాలయాలకు బాధ్యతగా ఉండటంతో బీర్పూర్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ బాధ్యతలు చూడటంలో నిరక్ష్యంగా వహిస్తున్నారని ఆలయానికి సంబంధించిన ఆదాయ వ్యాయా వివరాలను బీర్పూర్ దేవాలయ అధికారుల పరిధిలో ఉంచడం లేదని ఆలయ అధికారుల సమాధానం ద్వారా అర్థం అవుతుంది. ఆలయ ఆదాయ వ్యాయ వివరాలకు సంబంధించి ఎండోమెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ వివరణ..శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆదాయ వ్యాయ వివరాల గురించి ఎండోమెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ ను ప్రశ్నించగా లక్ష్మీ నరసింహ స్వామి ఆదాయ వ్యాయ వివరాలు అన్నీ రిజిస్టర్ లో నోట్ చేస్తున్నామని వాటికి సంబంధించిన వివరాలు అన్ని తన వద్దే ఉన్నాయని ఆలయానికి అవసరమైనప్పుడు నిధులు ఖర్చు చేస్తున్నామని ఆదయవ్యాయ వివరాలు పక్కాగా రిజిస్టర్ లో ఎంట్రీ చేస్తున్నామని తెలిపారు.

## నరసింహస్వామి ఆదాయ వ్యాయ వివరాలు సామాన్య భక్తులకు తెలియపరచాలి

శ్రీ బీర్పూర్ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం కు సంబంధించిన ఆదాయ వ్యాయా వివరాలను సామాన్య భక్తులకు తెలియపరచాలని బీర్పూర్ మండల ప్రజలు నరసింహ స్వామి భక్తులు తెలుపుతున్నారు. ప్రతిసారి స్వామివారి ఉత్సవాలకు దాతల ద్వారా సహాయం స్వీకరిస్తున్నప్పటికీ దాతల ద్వారా వచ్చే సహాయం ఎంత స్వామివారి దేవస్థానం ద్వారా వచ్చే ఆదాయం ఎంత అనేది సామాన్య భక్తులకు తెలియడం లేదని వాపోతున్నారు. గతంలో ఎండోమెంట్ పాలకవర్గం ఉన్నప్పుడు ఎండోమెంట్ పాలకవర్గం కు వివరాలు తెలియపరిచేవారు కానీ ఇప్పటివరకు ఆలయ ఎండోమెంట్ పాలకవర్గం నిర్ణయించకపోవడంతో ఆలయానికి సంబంధించిన ఆదయ వ్యయ వివరాలను ఎవరికి తెలుపుతారని సామాన్య భక్తులు ప్రశ్నిస్తున్నారు.

## అందుబాటులో లేని ఎండోమెంట్ కార్యవర్గం

నరసింహ స్వామి దేవస్థానానికి సంబంధించి గతంలో దేవస్థానం పాలకవర్గం అందుబాటులో ఉండేది. స్వామివారికి సంబంధించిన ఆదాయ వ్యాయ వివరాలను ఎండోమెంట్ చైర్మన్ కార్యవర్గ సభ్యులు పరిశీలించేవారు ప్రస్తుతానికి ఎండోమెంట్ సభ్యులు ఎవరు అందుబాటులో లేరు కావున ఆదయవయ వివరాలను ఆలయ అధికారులుసామాన్య భక్తులకు తెలియపరచాల్సిన అవసరం ఉందని భక్తులు పేర్కొంటున్నారు.

## నరసింహస్వామి ఆదాయ వ్యాయ వివరాలు సందేహాలను నివృత్తి చేయాలి..

బీర్పూర్ లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి వచ్చిన ఆదాయం వ్యాయా వివరాలకు సంబంధించి సామాన్య భక్తులలో బీర్పూర్ మండల ప్రజలలో ఉన్నటువంటి సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఆలయ అధికారు లు ఎండోమెంట్ ఆఫీసర్,ఎండోమెంట్ కమిషనర్ పైన ఉందని భక్తులు పేర్కొంటున్నారు.

# చొప్పదండి వార్త

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త:



ఇటీవల వివిధ అనారోగ్యంతో సమస్యలతో మృతి చెందిన మల్యాల మండల కేంద్రానికి చెందిన గడ్డం లక్ష్మి, అల్లూరి శారద,పోతరాజు లక్ష్మి, కుటుంబసభ్యులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించారు. ఆయన వెంట మల్యాల మాజీ జెడ్పిటిసి రామ్మోహనరావు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, పట్టణ పద్మశాలి అధ్యక్షులు బోడ గోవర్ధన్ మాజీ ఉప సర్పంచ్ పోతరాజు.శ్రీనివాస్. మాజీ వార్డు సభ్యులు.పోచంపల్లి రాయమల్లు, అల్లూరి శివ. అరుణ్ కుమార్, రాకేష్ పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు

చొప్పదండి, ప్రభాతవార్త:



బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ ఆద్వర్యంలో చొప్పదండి భక్త హనుమాన్ ఆలయంలోజమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రదాడికి పాల్పడ్డ దాయాది దేశం పాకిస్థాన్ కు బుద్ది చెప్పాలని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ చర్య విజయవంతం అయినందున బీజేపీ జిల్లా పార్టీ ఆదేశాల మేరకు చొప్పదండి పట్టణంలో బిజెపి శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో భారత జవాన్లకు భారత పౌరులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా విజయం సాధించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, నాయకులు , రాజన్నల రాజు, గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, చల్ల అనూష్, అర్థవెల్లి శ్రీనివాస్, తాడూరి రమణాచారి, గోపన్న, రాకేష్, చందు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల విద్యా స్థాయిని పెంచాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే 10 ప్రభాతవార్త :

బలహీనవర్గాల విద్యా స్థాయిని పెంచడానికి తీసుకోవలసిన చర్యలపై తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి ఒక నివేదికను అందజేశామని బీసీ నాయకులు డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ తండు నాగయ్య తెలియజేసినారు. హైదరాబాద్ ఎడ్యుకేషన్ కమిషన్ కార్యాలయంలో జరిగిన ఎడ్యుకేషనల్ స్టేటస్ ఆఫ్ బీసీస్ ఇన్ తెలంగాణ అనే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పాల్గొన్న డాక్టర్ శేషు డాక్టర్ నాగయ్య తెలంగాణ రాష్ట్రంలో బీసీల విద్యాస్థాయి, విద్యా విషయాలలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యాస్థాయిని పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై, ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్య, ప్రొఫెషనల్, సాంకేతిక విద్యలలో బీసీల విద్యా స్థాయిని పెంచడానికి చెప్పటాల్సిన చర్యలపై కమిషన్‌కి నివేదిక అందజేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి పథకాన్ని ఆంక్షలు లేకుండా అమలు చేయాలని పూలే విదేశీ విద్యా జ్యోతి లాంటి పథకం ద్వారా లబ్ధి పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రాథమిక విద్యలో డ్రాప్ ఔట్ ని తగ్గించాలని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లినారు.

# పట్టణ బిజెపి ఆధ్వర్యంలో హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కనించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా హిందువులను సంఘటితం చేయడమే లక్ష్యంగా మన ప్రియతమ నాయకులు పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించే యాత్రకు పెద్ద ఎత్తున కరీంనగర్ కు వేములవాడ నుంచి హిందువులను బయలుదేరి యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పుడు దేశంలో జరుగుతున్న దాడులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ నుండి పెద్ద ఎత్తున కరీంనగర్ హిందూ ఏక్తా యాత్రకు 22 5 2025 రోజున పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కోల కృష్ణ, రేగుల మల్లికార్జున్,, రేగుల రాజ్ కుమార్, వివేక్ రెడ్డి కట్కం శీను అన్నం నరసయ్య గుంటి కనకయ్య గుడిసె మనోజ్ వాసం మల్లేశం బిల్ల కృష్ణారి సగ్గు రాహుల్ నామాల శేఖర్ సాయి రేగుల శ్రీకాంత్ రంజిత్ రెడ్డి తడుక రాజు బచ్చువంశీ నాగరాజు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## దేశ రక్షణలో ప్రాణాలర్పించిన మురళి నాయక్

### ఘన నివాళి అర్పించిన గిరిజన యువకులు

రుద్రంగి ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన పాక్ కాల్పుల్లో విరమరణం పొందిన తెలుగు ఆర్మీ జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలగలని కోరుతూ రుద్రంగి మండలకేంద్రంలోని ఇందిరా చౌక్ వద్ద మురళి నాయక్ చిత్రపటానికి గిరిజన యువకులు ఘన నివాళి అర్పించి కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ. పాక్ కాల్పుల్లో మృతి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ నివాళులర్పించినట్టు తెలిపారు. దేశ రక్షణ కోసం చేసిన ని ప్రాణత్యాగం వృధా కాదని ఇండియన్ ఆర్మీ పాక్ పై విరుచుకుపడి పాక్ ను చిత్తు చేసి ని ఆత్మకు శాంతి చేకూరుస్తుందని అన్నారు. దేశం మొత్తం ఇండియన్ ఆర్మీకి అండగా సంఘీభావం తెలుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, గిరిజన యువకులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం పై హర్షం

## రాజన్న ఆలయంలో కోడే మొక్కు చెల్లించుకున్న బిజెపి పార్టీ శ్రేణులు

చందుర్తి, మే10: ప్రభాతవార్త:

పహల్గాం ఉగ్ర దాడికి బదులుగా పాకిస్తాన్ ఉగ్రముకలను అంతముందించేందుకు నిర్వహిస్తున్న ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లాడి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం చందుర్తి మండల మండల కేంద్రం నుండి బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజయేందర్ ఆధ్వర్యంలో సుమారు 60 బైక్ లతో ర్యాలీగా బయలుదేరి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో కోడే మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాడి రమేష్ మాట్లాడుతూ కాశ్మీర్ పర్యాటక కేంద్రంలో హిందూ పర్యటకులతో పాటు అమాయక ప్రజలపై కాల్పులు జరిపి వారి ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను అంతమొందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ త్రివిధ దళాల సహాయంతో ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయ్యేలా భారత సైన్యానికి మనోధైర్యంతో కూడిన బలాన్ని చేకూర్చిన రాజన్నకు పార్టీ శ్రేణులతో కలిసి కోడె మొక్కలను చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిఒకే వద్ద పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు దీటైన సమాధానం ఇస్తున్న



సైనికుల సేవలను కొనియాడారు. ఆపరేషన్ సింధూర్ లో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, నాయకులు మర్రి మల్లేశం, లోకోజు సతీష్, చింతకుంట సాగర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లిముక్త, సుద్దాలకు చేరుకున్న మల్కపేట రిజర్వాయర్ నీరు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నుంచి విడుదల చేసిన నీరు పల్లిముక్త, సుద్దాల గ్రామాల వరకు చేరుకుంది. దీంతో ఆయా గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించి, పూలు, టెంకాయలు సమర్పించారు. ఈ సందర్భంగా కొనరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండలంలో నీటి ఎద్దడి ఉండదని ప్రత్యేక చొరవ తీసుకొని మల్కపేట రిజర్వాయర్ నీటిని కుడి కాలువ ద్వారా విడుదల చేశారని, కుడి కాలువ ద్వారా మల్కపేట, ధర్మారం, నాగారం, కొలనూర్, రామన్నపేట, సుద్దాల, వేములవాడ మండలం మారుపాక గ్రామాలకు సాగు, తాగునీరు అందుతుందని అన్నారు. మల్కపేట రిజర్వాయర్ నీటిని విడుదల చేసేందుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ అప్పాల నాగభూషణం, గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్రవేణి ప్రభాకర్, రైతులు నాగేందర్ తదితరులున్నారు.

## జవాన్ మురళీ నాయక్‌ది వీర మరణం

కొనరావుపేట, ప్రభాతవార్త.



జవాన్ మురళీ నాయక్‌ది వీర మరణమని లంబాడిల ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జి బానోత్ నరేష్ నాయక్ అన్నారు. కొనరావుపేట మండలం నిమ్మపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద జవాన్ మురళీ నాయక్ చిత్ర పటానికి శనివారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జోహార్ మురళీ నాయక్ అంటూ నినాదాలు చేశారు. దేశ రక్షణ కోసం జరిగిన యుద్ధంలో వీర మరణం చెందడం గర్వించదగ్గ విషయమని, మురళీ నాయక్ అమరుడని, ఆయన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి, ఆర్థికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి. అజీం పాషా, బాశెట్టి నాగరాజు, వాల్య నాయక్, గూడూరి నరహరి, దొంతరవేణి శ్రీనివాస్, మల్యాల మనోజ్ కుమార్, అవుదుత శ్రీధర్, రాజు నాయక , మధూకర్, ఎలగందుల లవన్ కుమార్, దప్పుల సంతోష్, ఇస్లావత్ రాజు, మోహన్, భూపతి, పంతల్, ఎల్లయ్య, రాంచంద్రం తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో ఈ నెల 18న మెగా జాబ్ మేళా

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 18న సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిఎం డి. లలిత్‌కుమార్ తెలిపారు. మెగా జాబ్ మేళా నిర్వహణపై ఆర్జీ 1 ఉన్నతాధికారులతో జిఎం డి. లలిత్ కుమార్ అధ్యక్షతన సమావేశ మందిరంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గోదావరిఖని, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు, మెగా జాబ్ మేళా నిర్వహనకు సంబంధించి పనులు, చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన 80 నుంచి 100 ప్రైవేట్ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటారని, ఈ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగ అవకాశాలకు సంబంధించి కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక చేసి ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు. ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా సజావుగా మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయలని సూచించారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు పది నుంచి పిజి, సాంకేతిక విద్య, ఇతర పై చదువులు చదివిన వారు రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో ఆర్జీ 1 జివిటిసిలో ఈ నెల 16లోపు దరఖాస్తు స్వయంగా అందజేయాలని, ఇతర వివరాలకు 94911 44252 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ సమీక్షలో డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు ఆంజనేయులు, శివ నారాయణ, కర్ణ, వర ప్రసాద్, డాక్టర్ అంబిక, రవీందర్ రెడ్డి, లక్ష్మి శ్రీ రాజం, ధనలక్ష్మి శ్రీ బాయి, శ్రావణ్ కుమార్, అశోక్ రావు, రాజేశ్వర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## జగిత్యాల ఎమ్మెల్యే ను కలిసిన డి టి ఓ బద్రు నాయక్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని ఎమ్మెల్యే క్వార్టర్‌లో జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారిగా నూతనంగా నియామకమైన బద్రు నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్నీ అందజేశారు.

## మధిర సబ్ డివిజన్ ఏర్పాటు పై సందిగ్ధత

మధిర మే 10 ప్రభాతవార్త:

మధిర పునర్ వైభవం దిశగా అడుగులు వేసే క్రమంలో మధిర రెవెన్యూ పోలీస్ డివిజన్ ఏర్పాటు ప్రక్రియ పై సందిగ్ధత నెలకొంది. మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ సెగ్మెంట్ గా అభివృద్ధిపరిచేందుకు వ్యూహాత్మక చర్యలు చేపట్టిన డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ కేంద్రంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు భూమి పూజలు శంకుస్థాపనలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మధిర గత చరిత్ర వైభవాన్ని ప్రభావాన్ని ప్రతిబింబించే విధంగా విద్య ఉపాధి మోలిక వసతుల కల్పన కు చర్యలు చేపట్టారు. ఆ దిశలో మధిరను రెవిన్యూ పోలీస్ సబ్ డివిజన్ గా మార్పు చేయడం ద్వారా నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి సంక్షేమ పథకాల కల్పనలకు మార్గం సుగమం చేసే విధంగా ప్రతిపాదనలు చేయడం, రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాల్లో కొత్త డివిజన్లో ఏర్పాటుపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించిన నివేదికలో మధిరకు స్థానం ఉండడం తెలిసిందే.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి

**పంచాయితీ, గ్రామీణాభివృద్ధి మంత్రి సీతక్క**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని, తెలంగాణలో కొలువు దీరిప్రజా ప్రభుత్వంలో పంచాయితీ కార్యదర్శుల పాత్ర కీలకమని పంచాయితీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం జరిగిన పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళ్నన హైదరాబాద్ లో పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన జరుగగా రాష్ట్ర మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి



పనులు జరుగాలన్నా పంచాయతీ కార్యదర్శుల బాధ్యతేనని చెప్పారు. పల్లెల్లోపచ్ఛధనం, పరిశుభ్రతను కాపాడడమే కాకుండా ప్రజలకు మోలిక వసతులు కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిసున్నారని సీతక్క వ్యాఖ్యనించారు. కార్యదర్శుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలు అభివృద్ధి పదంలో నడుస్తున్నాయన్నాయంటే కార్యదర్శుల వల్లేనని స్పష్టం చేశారు. స్వచ్ఛదనం, పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా పల్లెలన్నీ స్వచ్ఛంగా ఉంచుతూ దేశవ్యాప్తంగా ఎన్నో అవార్డులను తీసుకొస్తునారని ఇది పంచాయతీ కార్యదర్శుల వల్లనే సాధ్యమైందన్నారు. కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఓ పి ఎస్ నుండి జే పి ఎస్ గా మార్చి కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. గ్రేడ్4 కార్యదర్శుల 4ఏళ్ల ప్రోహిబిషన్ కాలాన్ని సర్వీస్ లోకి తీసుకోవాలని సూచించారు. మెడికల్, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జగిత్యాల జిల్లా పంచాయితీ కార్యదర్శులు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రో. కోదండరాం, జగిత్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షులు వంశీధర్ రెడ్డి ,కోశాధికారి సిద్ధం సతీష్ కుమార్, నునావత్ రాజ్, హరీష్ కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రత్నాకర్ రావు సేవలు మరువలేనివి

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేవాధాయ శాఖ మాజీ మంత్రి, జగిత్యాల జిల్లా బుగ్గారం మాజీ శాసనసభ్యులు జువ్వాడి రత్నాకర్ రావు సేవలు మరువలేనివని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం రత్నాకర్ రావు 5వ వర్ధంతి సందర్బంగా జగిత్యాల పద్మ నాయక సంక్షేమ సంఘం నెలకొల్పిన జువ్వాడి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి సంఘం నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధి, సంక్షేమం కోసం రత్నాకర్ రావు పరి తపించేవారన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమానికి పాటు పడడమే కాకుండా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎత్తిపోతల పథకాలను పెట్టి రైతుల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో యువకులు నడుచుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సూచించారు. కార్యక్రమంలో ముప్పాల రాంచందర్



రావు, అయిలేని సాగర్ రావు, మాదాడి సుధాకర్ రావు, బోయినిపెల్లి ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాంగో మార్కెట్లో బాల కార్మికుల శ్రమ దోపిడీ

**కార్మికులకు డబ్బులు ఇవ్వాలని**

**ఏఐటీయూసీ నేత వెన్న మహేష్ డిమాండ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల రాజీవ్ గాంధీ మ్యాంగో మార్కెట్ కుప్రతి ఏటా కోట్లలో మామిడి వ్యాపారం జరుగుతోంది. జగిత్యాల, నిజామాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కామారెడ్డి, వరంగల్ తదితర జిల్లాలతో పాటు తెలుగురాష్ట్రాలు, ఇతర రాష్ట్రాల్లో పండించిన మామిడి పంట జగిత్యాల మార్కెట్లోకి తీసుకువచ్చి రైతులు విక్రయిస్తారు. అయితే ఈ మార్కెట్లో సిండికెట్ మూలంగా ధర అనుకున్న స్థాయిలో రావడం లేదని మామిడి రైతులు వాపోతున్నారు. ఇక్కడి మామిడి తోటలను గుత్తకు తీసుకున్న గుత్తేద్దారులు మామిడి కాయలను ఇతర రాష్ట్రల నుండి కార్మికులతో తెంపిస్తుంటారు. అలాగే మ్యాంగో మార్కెట్లోకీ వాహనాల్లో తీసుకువచ్చిన మామిడి కాయలను అన్ లోడ్ చేయడం, కాయలను వివిధ రకాలుగా వేరు చేయడం, తూకం వేయడం, పెట్టెల్లో భద్రపర్చడం, మళ్ళీ లారీల్లో లోడ్ చేయడం వంటి పనులను లోకల్ లేబర్స్ పాటు ఇతర ప్రాంతాల కార్మికులతో గుత్తే దారులు చేయిస్తుంటారు. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్య ప్రదేశ్, ఒడిస్సా, జార్ఖండ్, మహారాష్ట్ర ల నుండి వచ్చిన వలస కార్మికులను మామిడి గుత్త దారులు తమ తోటలో మామిడి కాయలు తెంపుకున్నాక డబ్బులు ఇవ్వట్లేదని ఏఐటీయూసీ నాయకులు వెన్న మహేష్ పేర్కొన్నారు. శనివారం వెన్న మహేష్ ను వలస కార్మికులు కలిసి ఈ విషయం గూర్చి విన్నవించగా స్పందించిన ఆయన మ్యాంగో మార్కెటును సందర్శించి అక్కడి పరిస్థితులను గమనించారు. గుత్తే దారులతో మాట్లాడినట్లు తెలిపారు. వేసవి కాలంలో శ్రమకోర్చి కుటుంబాల పోషణ కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చి తోటలోని మామిడి కాయలు తెంపి కష్టపడ్డప్పటికి మాకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని కూలీలు ఆవేదన పడుతున్నారని తన దృష్టికి తీసుకువచ్చారాని, అలాగే డబ్బులు ఇవ్వకుండా శ్రమదోపిడీకి గురిచేస్తున్నారని చాలా పిర్యాదులు వచ్చాయాని మహేష్ తెలిపారు. శ్రమ దోపిడీకి పాల్పడుతున్నా గుత్తేద్దారులు వెంటనే కూలీల డబ్బులు చెల్లించాలని మహేష్ డిమాండ్ చేశారు. కార్మిక శాఖ అధికారులు మార్కెట్ ను సందర్శించి కార్మికులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని, అలాగే పనులు చేయించుకుని డబ్బులు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న గుత్తే దారులు, మామిడి రైతులను చట్ట పరమైన చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయ చేయాలనీ వెన్న మహేష్ డిమాండ్ చేశారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు కృషి చేద్దాం

**ఐఎంఏ అధ్యక్షులు డా. గూడూరి హేమంత్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






సర్వైకల్ క్యాన్సర్ ముక్త్ భారత్ కొరకు ప్రతి ఒక్కరం కంకణ బద్ధులై కృషి చేద్దామని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పిలుపునిచ్చారు. స్థానిక ఐఎంఏ హాల్ లో ఐఎంఏ జగిత్యాల శాఖ, జగిత్యాల గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ మాట్లాడుతూ జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. గైనకాలజీ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ సి.పద్మిని మాట్లాడుతూ దేశంలో క్యాన్సర్ మరణాలు రోజు రోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్. జి. శ్రీలత మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల పట్టణ ప్రజల చైతన్యంతో జరిగిన వ్యాక్సినేషన్ లో 52 మంది బాలికలు, మహిళలు వ్యాక్సినేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎం ఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, వైద్య నిపుణురాలు డాక్టర్ పద్మ రాథోడ్ ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారుజగిత్యాల పట్టణ 14వ,13వ వార్డులలో 40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారుఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో దాదాపు ఒక కోటి 55 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.13,14 వార్డులలో 40 లక్షలతో చేపట్టిన పనులను అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. జగిత్యాల జిల్లా కేంద్రం నలువైపుల శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. విద్యానగర్, పోచమ్మ వాడ, బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉందని, పాఠశాల ఆవరణలో నీటి ట్యాంక్ మంజూరు చేయటం జరిగింది అని, స్థల పరిశీలన కూడా చేయటం జరిగింది అని అన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ కౌన్సిలర్ లు కూతురు పద్మ, కమాల్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు అడువల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఎ ఈ శరన్, పట్టణ, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ 4వ వార్డుకు చెందిన చెట్పల్లి శ్రీనివాస్ కొడుకు అజయ్ రోడ్డు ప్రమాదం లో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. వెంట మాజీ కౌన్సిలర్ క్యాదసునవీన్, హనుమండ్లు, శంకర్, మహేష్, అనిల్, శివ కార్తీక్, తదితరులు ఉన్నారు. అలాగే జగిత్యాల పట్టణ 6వ వార్డుకు చెందిన కొలగాని రవి కొడుకు వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. వెంట నాయకులు కోలగాని సత్యం, అంజన్న శ్రీనివాస్, మల్లేశం, ప్రభాకర్, దేవయ్య, వెంకటేష్ ,హరీష్, తదితరులు ఉన్నారు.



# జవాన్ మురళి నాయక్ కు నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధంలో జమ్ము కాశ్మీర్ సరిహద్దులో పాక్ సైన్యం చేతిలో అమరుడైన ఆంధ్రప్రదేశ్ కు చెందిన మురళి నాయక్ కు విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు జరుపుతున్న భారత సైనికులకు మద్దతుగా శనివారం సాయంత్రం గొల్లపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్మీ అమరవీరులకు రెండు నిమిషాల పాటు మోనం పాటించిన అనంతరం మురళి నాయక్ చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవా దులకు షెల్టరిస్తున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం యుద్ధం తో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కుంభకార్ అరుణ్, పట్టణ అధ్యక్షులు అంకం సతీష్ ,బజరంగ్ దళ్ మండల అధ్యక్షులు ఎనగందుల రమేష్, గోరక్ష మండల అధ్యక్షులు జంగిలి సత్యం, తాడూరిశ్రీనివాస్, గంగాధర నరేష్, చౌటపెల్లి తిరుపతి , చెన్నాడి రామకృష్ణ రావు, న్యాయవాది చిర్ర దిలీప్ ,ప్రధాన ఉపాధ్యాయులు తాండ్ర తిరుపతి, పుప్పాల మహిపాల్, సామల వీరస్వామి ,తడూరి వంశీ, సంగం కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## నృసింహుడికి లక్ష తులసి అర్చన

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో నిర్వహిస్తున్న స్వామి వారి నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి అర్చకులు లక్ష తులసి అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు స్వామివారికి పంచోప నిషత్తులతో రుద్రాభిషేకం, విశేష పూజలు, సప్త హారతులు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లక్ష తులసి అర్చన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, పాలకమండలి ధర్మకర్తలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పి.వి.రావు జయంతి వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండల మాల సంఘము ఆధ్వర్యంలో మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పీ వి రావు 73వ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ , పి.వి.రావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాలల అభ్యున్నతకే తన జీవితాన్ని ధారబోసిన త్యాగమూర్తిని స్మరించుకుంటూ జాతి కోసం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకత కోసం నిరంతరం పోరాడి ప్రాణాలు విడిచిన వ్యక్తి పీ.వీ.రావు అన్నారు. అలాంటి వ్యక్తిని మనం ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్, మాజీ సర్పంచ్ మెరుగు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు పోనగంటి రాజయ్య, నాయకులు, కుక్కల వెంకట్రాజం, చెన్నం సంజీవ్, నిమ్మ మాణిక్యం, మాల సంగం నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై చార్ధామ్ యాత్రకు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలం లోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ఓల్లాల శివకుమార్ ద్విచక్ర వాహనం పై కేదార్నాథ్, అమర్నాథ్ చార్ధామ్ యాత్రకు తరలి వెళ్ళాడు. ఉత్తరాఖండ్ చార్ ధామ్ యాత్ర ఏప్రిల్ 30 నుండి ప్రారంభమయిందని కేదార్‌నాథ్ ధామ్ తలుపులు మే 2న తెరుచుకు కోవటంతో కేదార్నాథ్, బద్రీనాథ్ చార్ధామ్ యాత్రలకు బయలుదేరినట్టు తెలిపాడు. ఇప్పటి వరకు మూడుసార్లు ద్విచక్ర వాహనంపై వెళ్లానన్నారు. కేదార్నాథ్ వెళ్లేందుకు గౌరీ కుండ్ వరకు మాత్రమే వాహనాలకు అనుమతి ఉంటుందని అక్కడి నుంచి మరో 18 కి.మీ యాత్ర అతికష్టంగా చేరుకోవాల్సి ఉంటుందన్నారు హిమాలయాల్లో 3,553 మీటర్ల ఎత్తున ఉన్న ఈ ప్రాంతానికి చేరుకోవడం చాలా కష్టంగా ఉంటుందని సనాతన ధర్మం కోసం పాటుపడడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా యువకులు యాత్రకు బయలుదేరిన శివకుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆవుల వెంకటేశ్ యాదవ్ కొంటు లక్ష్మణ్, అల్లాడి వేణు, కొంటూ మల్లేష్ ,లచ్చన్న ,రాము హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రత్నాకర్ రావు సేవలు చిరస్మరణీయం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రత్నాకర్ రావు వర్ధంతి సందర్భంగా ధర్మపురిలోని ఆయన విగ్రహానికి రత్నాకర్ రావు కుమారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావుతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రత్నాకర్ రావు నిరంతరం కృషి చేసే వారిని, రైతుల సంక్షేమం సాగునీరు అందించేలా కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వచ్చే సంవత్సరం రత్నాకర్ రావు విగ్రహాన్ని పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తూ వస్తుందని, ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సొల్ల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన కొలుముల దామోదర్ ఫౌండేషన్

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పసునూటి రాజయ్య మల్లీశ్వరి కూతురు విద్యారాణి వివాహానికి ఆర్థిక సహాయం అందించమని అబ్బాపూర్ కోలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ సభ్యులు కొమ్మ రాజేశం చరవాణి ద్వారా కోలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా కి విషయాన్ని వివరించగా ఆయన వెంటనే స్పందించి 5000/ రూపాయలు పంపించగా అట్టి రూపాయలను కొలుముల దామోదర్ స్వర్ణలత పెళ్లి రోజు సందర్భంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ఫౌండేషన్ సభ్యులు కేక్ కట్ చేసి వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మ రాజేశం, జక్కని మల్లేశం, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, తోట సతీష్, సిపెల్లి సూర్యనారాయణ, టెక్కం సురేష్, గాండ్ల నర్సయ్య, అరుకోళ్ల రాములు, శ్రీరాముల శ్రీనివాస్, టెక్కం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ

పెగడపల్లి ,ప్రభాతవార్త:



ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో భారత్ సైన్యానికి సంఘీభావం తెలుపుతూ శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపుమేరకు మేము కాంగ్రెస్ పార్టీ మండల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సంఘీభావ ర్యాలీనీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ జెండాలను పట్టుకొని పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్ ,మండల నాయకులు సంధి మల్లారెడ్డి కడారి తిరుపతి ,చెట్ల కిషన్ సింగసాని స్వామి, అజ్మీర అంజి నాయక్, దేశెట్టి లక్ష్మీ రాజం ,వడ్లూరి ప్రవీణ్ కుమార్, ఐలేని వంశీధర్ రావు, అమీరి శెట్టి లక్ష్మీనారాయణ, కొత్త శ్రీనివాస్, కొండం మధుసూదన్ రెడ్డి, ముదిగంటి పవన్ రెడ్డి ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి , మూల రామ్ రెడ్డి, బొడ్డు రమేష్, మల్యాల ఎల్లయ్య నాయకులు దుర్గాప్రసాద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్లీడర్ ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమార స్వామి

ఎండపల్లి, ప్రభాత వార్త:



మండలంలోని కొండాపూర్ కు చెందిన ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్న్న కుమారస్వామి, ఇటీవల కరీంనగర్ కోర్టు లో ప్రభుత్వ ప్లీడర్ గా నూతనంగా నియమితులైన జనగామ నరేష్ ను కరీంనగర్ లోని వారీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరిగితే సహించేది లేదు

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- చందుర్తి మండలంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ**

చందుర్తి మే 10 ప్రభాత వార్త:





ధాన్యం కొనుగోళ్ల లో జాప్యం జరిగితే సహించేది లేదని,కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే రైతుల ధాన్యంలో ఎలాంటి కోతలు విధించవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.చందుర్తి మండలంలో మూడపల్లి, చందుర్తి, మర్రిగడ్డ, మల్యాల, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి. ధాన్యం కొనుగోళ్ల తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉంది అని ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడారు.లారీల కాంట్రాక్టర్ లు ప్రతి సెంటర్ కు లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని అకాల వర్షాలకు తడవకుండా రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు, లారీల సరఫరాలో జాప్యం వలన అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే వారికి సంబంధిత లారీల కాంట్రాక్టర్ కు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని లేనియెడల వారిపై ఎస్మ చట్టం ప్రకారం తగు చర్యలు ఉంటాయని మిల్లర్లను, లారీ కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు.రైతులు ఆందోళన చెందవద్దుకొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత లేదని స్పష్టం చేశారు. వాహనాల గురించి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఏపీఎం లు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షి ంచాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ శేషాద్రి, ఐకేపీ ఏపీఎం రజిత సిబ్బంది, సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మంథని రూరల్ ప్రభాతవార్త:



జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సరైన పరిహారం అర్హతల ఆధారంగా అందాలని అన్నారు. రైతులు అందించిన భూములలో ఉన్న బావులు, మోటార్, పైప్ లైన్, పండ్ల అటవీ చెట్లు మొదలగు నిర్మాణాలకు పరిహారం సరిగ్గా అందలేదని నిర్వాసితులు దరఖాస్తులు అందించారని కలెక్టర్ తెలిపారు.నిర్వాసితులు అందించిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీ లించి, అర్హతల ఆధారంగా భూ సేకరణ జరిగే భూములలో ఉన్న నిర్మాణాలకు సరైన విలువ చూపిస్తూ ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూములు కోల్పోతున్న నిర్వాసి తులకు భూమిలో ఉన్న ప్రతి నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందజేసేలా చర్యలు తీసుకుంటామని అధికా రులు అందించే నివేదిక ప్రకారం జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్ , జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, తహ సిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

బోయినిపల్లి, ప్రభాత వార్త:



గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, గ్రామాల్లో ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. బోయినిపల్లి మండలం గుండన్నపల్లిలో 8 లక్షల రూపాయల నిధులతో సిసి రహదారి శంకుస్థాపన చేశారు. అలాగే స్తంభంపల్లి గ్రామంలో ఎండోమెంట్ ఆధ్వర్యంలో నిర్మించబోయే సుగ్రీవ ఆలయ నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి సంబంధిత మంత్రితో మాట్లాడి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తానని అన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంధ వ్యక్తి కన్నం ప్రభాకర్ జీవనోపాధి కోసం రూ. 50,000 చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రతి వాడకు సిసి రహదారి నిర్మాణమే లక్ష్యంగా మండలంలో అనేక గ్రామాల్లో మూడు కోట్ల 10 లక్షలతో సిసి రహదారులు మంజూరు చేశామని, అలాగే కొండపోచమ్మ ఆలయనికి దారి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి రాగానే 50 లక్షల రూపాయలతో రహదారి నిర్మాణం చేపట్టామని తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని మోడల్ స్కూలుకు గత ప్రభుత్వం తట్టెడు మట్టి కూడా పోయలేదని, బోయినిపల్లి, కొదురుపాక వెళ్లే డబుల్ రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు 25 లక్షలతో సిసి రోడ్డు రహదారి నిర్మాణం చేశామని గుర్తు చేశారు. సిఆర్ఆర్ గ్రాంట్ ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ ద్వారా మండలానికి ఒక కోటి 60 లక్షలు మంజూరు చేశామని, ఈ నిధులతో మండలంలోని 23 గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం త్వరలో చేపడతామని తెలిపారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. అక్కడ ఉన్న చిన్నారులను ఆప్యాయంగా పలకరించి దగ్గరికి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కౌడగాని వెంకటేష్, మాజీ ఎంపిటిసి అక్కనపల్లి ఉపేందర్, ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు సాంబలక్ష్మిరాజం, ఏనుగుల కనకయ్య, మమ్మద్, కొప్పుల నగేష్, రాజేష్, ప్రవీణ్, గోపాల్, సువిన్, కైలాసం, మెరుపుల మహేష్, మధు, లక్ష్మణ్, నాగుల వంశీ, రాజు, స్వామి, అజయ్, రమేష్, వెంకటేష్, మైపాల్ రెడ్డి, పిట్టల రమేష్, నల్ల మోహన్, రఫీ ఖాన్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ధర్మపురికి చేరుకున్న ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి రాజనర్సింహ

ధర్మపురి, ప్రభాతవార్త:





ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నృసింహ నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించనున్న స్వామివారి జయంతి వేడుకల్లో పాల్గొనడానికి రాష్ట్ర ఆరోగ్య,వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం రాత్రి ధర్మపురికి చేరుకున్నారు. ధర్మపురి క్షేత్రానికి ఆయన చేరుకోగానే ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లు కలిసి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక లక్ష్మీ నరసింహ గార్డెన్ లో శనివారం రాత్రి బస చేయగా, ఆదివారం ఉదయం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని స్వామి వారి జయంతి వేడుకల్లో పాల్గొంటారు.

# ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

**-భారత రక్షక దళాలకు మద్దతుగా**
**పాత్రికేయుల సంఘీభావ ర్యాలీ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






జమ్మూ కాశ్మీర్ పహెల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాద మూకలు 26 మంది అమాయకులను అత్యంత దారుణంగా హత్య చేసిన సంఘటన అనంతరం మన భారత వీర జవాన్లు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను మట్టు పెట్టేందుకు చేస్తున్న వీరోచిత పోరాటానికి మద్దతుగా జగిత్యాల పాత్రికేయులు శనివారం సంఘీభావ ర్యాలీని నిర్వహించారు. జాతీయ జెండాలను చేతిలో పట్టుకొని జిల్లా కేంద్రంలోని తాహసిల్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాతను కీర్తిస్తూ.. మన రక్షక దళాల వీరత్వాన్ని పొగడుతూ నినాదాలు చేశారు. అనంతరం పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా పక్కలో బల్లెం గా మారిన పాకిస్తాన్ భారతదేశ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ఎన్నో మార్లు ప్రయత్నం చేసిందన్నారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ దేశంలో ఎంతోమంది అమాయకుల ప్రాణాలను పొట్టన పెట్టుకుందన్నారు. శాంతికాముకులైన భారతదేశ ప్రజలు పాకిస్థాన్ కు స్నేహ హస్తాన్ని చాచినప్పటికీ పాకిస్తాన్ తన వంకర బుద్ధిని మార్చుకోకుండా పదేపదే మన దేశం పైకి దాడులకు తెగబడడాన్ని తీవ్రంగా ఖండించారు. రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో భారత ప్రభుత్వానికి, మన వీర జవాన్లకు మద్దతు తెలపడం కనీస బాధ్యతగా గుర్తించి జగిత్యాల పాత్రికేయుల పక్షాన సంఘీభావ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. దేశ ప్రజలందరూ కుల, మత, ప్రాంత విభేదాలు విడనాడి భారత ప్రభుత్వానికి, సైన్యానికి మద్దతు తెలిపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు